ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం 30 సెప్టెంబర్ 2026 పేజీలు : 8



# పత్తి కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు



# అర్హులందరికీ ఆహార భద్రత చట్టం ప్రయోజనాలు అందాలి

### క్షేత్రస్థాయిలో పథకాల అమలును పరిశీలించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి)** అర్హులైన అందరికీ ఆహార భద్రత చట్టం ప్రయోజనాలు తప్పకుండా అందాలని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీ కాంత్ రెడ్డి అన్నారు. ఆహార భద్రత చట్టం--2013 అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీకాంత్ రెడ్డి మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**మంచిర్యాల, 29, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ, ఇతర పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 100 పడకలతో ఆసుపత్రి ఏర్పాటు చేసిందని, నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు.




# ఫార్మర్ రిజిస్ట్రీకి నేడే చివరి గడువు!

### వెబ్‌సైట్‌లో పిన్‌కోడ్ దగ్గర ఎర్రర్.. రిజిస్ట్రేషన్ కాక రైతుల అవస్థలు

### రెండు రోజులుగా మీ-సేవ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు.. గడువు పొడిగించాలంటున్న రైతులు

### రిజిస్ట్రేషన్ కాకుండానే 'వివరాలు తెలుసుకోండి'

## ప్రజారోగ్యంపై సర్పంచ్ సుమలత ప్రత్యేక శ్రద్ధ

**నాయకపుగూడలో హెల్త్ క్యాంప్ నిర్వహణ**



**తిర్యాణి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**నాయకపుగూడ గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎదుల సుమలత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై పలు సూచనలు అందించారు.గ్రామంలోని ప్రజలకు అవసరమైన ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సుమలత సూచించారు. గ్రామ ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించు కోవాలని ఆమె పేర్కొన్నారు.ఈ హెల్త్ క్యాంప్‌లో ఉపసర్పంచ్ పవన్ కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ రత్నమాల, ఏఎన్ఎం మణి, అంగన్‌వాడీ టీచర్ ప్రేమల, ఆశా వర్కర్ సరస్వతి పాల్గొన్నారు.

## ఏఐఎస్సీకాన్ జాతీయ కార్యవర్గంలో తెలంగాణకు ప్రాతినిధ్యం

**ముంబై సమావేశానికి తెలంగాణ సీనియర్ సిటిజన్స్ ప్రతినిధుల హాజరు**






**మంచిర్యాల, 29, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** ముంబైలో సెప్టెంబర్ 28న ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ కాన్ఫెడరేషన్ (ఏఐఎస్సీ కాన్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశా నికి తెలంగాణ రాష్ట్రానికి చెందిన సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు హాజరయ్యారు. దేశవ్యాప్తంగా సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సంక్షేమం, హక్కులు, సామాజిక భద్రత తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. సీనియర్ సిటిజన్స్ సంస్థల్లో మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అంశంపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. ఇందులో భాగంగా జాతీయ కార్యవర్గంలో ఐదుగురు మహిళా ప్రతినిధులకు స్థానం కల్పించా లని నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్రం నుంచి శ్రీమతి శోభ పేరిం దేవిని జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా నియమించారు. తెలంగాణ నుంచి మల్లా రెడ్డి, మాధవరపు నాగేశ్వరరావు, ఈగ సత్యనా రాయణ, మొండయ్య, రాజన్న, అధ్యక్షులు రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి పి. విశ్వనాథం, సత్యనారాయణ, అశోక్ కుమా ర్ గౌడ్, దయానంద్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. జాతీయ కార్యవర్గంలో తెలంగాణ నుంచి శోభ పేరిందేవికి స్థానం కల్పించడం పట్ల తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్ కాన్ఫెడరేషన్ (టెస్కాన్) ప్రధాన కార్యదర్శి పి. విశ్వనాథం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శోభ పేరిందేవికి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## హెచ్ఐవి,ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన



**జన్నారం,సెప్టెంబర్29(ప్రజాజ్యోతి)** జన్నారం మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ఉమా శ్రీ ఆదేశాల మేరకు మంగళ వారం రోజున హెచ్ఐవి,ఎయిడ్స్ మరియు సుఖ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులకు హెచ్ఐవి వ్యాధి ఎలా సంక్రమి స్తుంది, సంక్రమించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరంగా తెలిపారు. వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసిటి సి కౌన్సిలర్, సూపర్వైజర్ ఆంజనేయులు, హెల్త్ అసిస్టెంట్లు. పోచయ్యా. అరుణ, ఎమ్.ఎల్ హెచ్పి పల్లవి, హెచ్ఐవి లింక్ వర్కర్ సుధారాణి, కవిత,ఆశా కార్యకర్తలు మరియు కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కుంపు--కరాటే పోటీల్లో మందమర్రి విద్యార్థుల సత్తా.

**చదువుతో పాటు క్రీడల్లోనూ రాణింపు..**

**విజేతలకు ఎస్సై నరేష్ అభినందనలు.**



**మందమర్రి, సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి):**చదువుతో పాటు క్రీడల్లోనూ తమ ప్రతిభను చాటుకుంటూ మందమర్రి విద్యార్థులు రాష్ట్రస్థాయిలో సత్తా చాటారు. పట్టణంలోని సీఈఆర్ క్లబ్‌లో ఈ నెల 27న టోర్నమెంట్ ఆర్గనైజర్ దాసరి రాజేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండో రాష్ట్రస్థాయి కుంపు--కరాటే పోటీల్లో మందమర్రికి చెందిన విద్యార్థులు వివిధ విభాగాల్లో పాల్గొని బహుమతులు సాధించారు.మందమర్రి సింగరేణి హైస్కూల్ మైదానంలో మాస్టర్ జట్టి కృష్ణ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సాధనతో పాటు పట్టుదలతో పోటీలకు సిద్ధమైన విద్యార్థులు రాష్ట్రస్థాయి వేదికపై తమ ప్రతిభను ప్రదర్శించి విజేతలుగా నిలవడం పట్ల తల్లిదండ్రులు, శిక్షకులు హర్షం వ్యక్తం చేశారు.విజేతలను స్థానిక ఎస్సై నరేష్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్న వయసులోనే కుంపు, కరాటే వంటి క్రీడల్లో శిక్షణ పొందడం వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, మానసిక ధైర్యం పెరుగుతాయని అన్నారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా క్రీడల్లోనూ రాణిస్తూ భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.రాష్ట్రస్థాయి పోటీల్లో బహుమతులు సాధించడం తమ పిల్లల కష్టానికి దక్కిన గుర్తింపుగా తల్లిదండ్రు లు పేర్కొన్నారు. విజేతలను పట్టణ ప్రజలు అభినందించారు.

## యూనిఫారాలు పంపిణీ చేసిన సర్పంచ్, ఉపసర్పంచ్

**కొత్త యూనిఫారాలతో విద్యార్థుల ముఖాల్లో చిరునవ్వులు**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 29 (ప్రజా జ్యోతి)** ఆసిఫాబాద్ మండలం లోని గుండి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నూతన పాఠశాల యూనిఫారాలను మంగళవారం పంపిణీ చేశారు. సర్పంచ్ జాబరి రవీందర్, ఉపసర్పంచ్ చందన్ కడే సంతోష్ విద్యార్థులకు యూనిఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి, సంక్షేమానికి గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు జాబరి రాజు, రాస్పెల్లి మోహన్, రాంటెంకి తిరుపతి, శ్రీరామ్ భారతి, సునీత రావుజీ, బట్టుపెల్లి సుభాష్‌తో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

**ఎస్టిపిపీ సేవా సమితి ఆధ్వర్యంలో మూడు నెలల శిక్షణ**



**జైపూర్, సెప్టెంబర్ 29 : ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలో సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ ప్రభావిత గ్రామాల్లోని నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఎస్టిపిపీ సేవా సమితి ఆధ్వర్యంలో మూడు నెలల ఉచిత కుట్టు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎస్టిపిపీ ఈడీ సీహెచ్. చిరంజీవి తెలిపారు.ఈ మేరకు శిక్షణకు సంబంధించిన ప్రకటనను విడుదల చేశారు.ప్లాంట్ ప్రభావిత గ్రామాల్లోని యువత, మహిళలకు నైపుణ్య శిక్షణ అందించడంలో భాగంగా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో గతంలో కుట్టు, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఈడీ తెలిపారు.మహిళలు, యువత నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు ఈ ఏడాది మరోసారి కుట్టు శిక్షణను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.కుట్టు శిక్షణతో మహిళలు ఇంటి వద్దే స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉంటుందని, శిక్షణ పూర్తిచేసుకున్న వారు తమ నైపుణ్యాన్ని ఉపయోగించుకుని ఆదాయం పొందవచ్చని తెలిపారు. ప్లాంట్ ప్రభావిత గ్రామాల్లోని నిరుద్యోగ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదేవిధంగా గతంలో కుట్టు శిక్షణ పొందిన అనుభవంతో పాటు శిక్షణ ధ్రువపత్రం కలిగి, పదో తరగతి ఉత్తీర్ణులైన మహిళల నుంచి శిక్షకురాలు (ట్యూటర్) పోస్టుకు కూడా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన శిక్షకురాలికి తగిన పారితోషికం అందించనున్నట్లు పేర్కొన్నారు.కుట్టు శిక్షణ పొందేందుకు శిక్షకురాలి పోస్టుకు దరఖాస్తు చేసుకునేందుకు అక్టోబరు 10వ తేదీ చివరి తేదీగా నిర్ణయించారు.ప్లాంట్ ప్రభావిత గ్రామాల్లోని మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని అన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తాం

## టీయూడబ్ల్యూజే--ఐజేయూ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్

### జిల్లా మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ

**తిర్యాణి: సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం టీయూడబ్ల్యూజే--ఐజేయూ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం కొనసాగిస్తామని జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ అన్నారు. మంగళవారం తిర్యాణి మండల కేంద్రంలో పాత్రికేయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణానికి సంబంధించిన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్‌లో ఉద్యమ కార్యాచరణ చేపడతామని స్పష్టం చేశారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని రోస్ గార్డెన్‌లో నిర్వహించనున్న టీయూడబ్ల్యూజే--ఐజేయూ జిల్లా మూడో మహాసభకు జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా మూడో



మహాసభకు సంబంధించిన పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సంపత్‌కుమార్, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు ప్రకాష్‌గౌడ్, నాయకులు రాధాకృష్ణచారి, మేకల శ్రీనివాస్, కుంరం రాజు, యాంసాని భాస్కర్, కొత్తపల్లి రమేష్, మూలమట్టం శివప్రసాద్, అన్నం వెంకటేష్, రాయి సిడం వెంకటేష్, దుర్గం పవన్, రాయి సిడం గొర్య కుమార్, మూలమట్టం కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఆహార భద్రత చట్టం ప్రయోజనాలు అందాలి





### క్షేత్రస్థాయిలో పథకాల అమలును పరిశీలించిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి)** అర్హులైన అందరికీ ఆహార భద్రత చట్టం ప్రయోజనాలు తప్పకుండా అందాలని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీ కాంత్ రెడ్డి అన్నారు. ఆహార భద్రత చట్టం--2013 అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీకాంత్ రెడ్డి మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. పర్యటనలో భాగంగా గుడిహత్నూర్, సీ తాగొంది, పొన్నారి, కోడథ్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గుడిహత్నూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం, జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించిన చైర్మన్ చిన్నా రులు, విద్యార్థులకు అందు తున్న పౌష్టికాహారం, ఇతర సేవలపై వివరాలు తెలుసు కున్నారు. సీతాగొంది అంగ న్‌వాడీ కేంద్రంలో లబ్ధిదారులకు అందుతున్న పౌష్టికా హారం, కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు. పొన్నారి, కోడథ్ గ్రామా ల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, రేషన్ దుకాణాలను తనిఖీ చేసి సరుకుల నిల్వలు, పంపిణీ విధానం, లబ్ధిదారులకు అందుతున్న సేవలను పరిశీలించారు. స్థానిక సర్పంచ్‌లు, ప్రజలతో మాట్లాడి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గోలి శ్రీ కాంత్ రెడ్డి మాట్లాడుతూ, ఆహార భద్రత చట్టం--2013 ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఆహార భద్రత పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందేలా చూడటమే కమిషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రేషన్ సరుకులు, అంగన్‌వాడీ పౌష్టికాహారం, ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులకు సక్ర మంగా అందుతు న్నాయా లేదా అనే అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు ఆహార భద్రత పథకాల అమలు లో ఏవైనా సమస్యలు, ఫిర్యాదులు లేదాలోపాలు ఉంటే ఫుడ్ కమిషన్ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. బుధవారం ఉదయం నిర్వహించే సమీక్ష సమావే శానికి ప్రజలు నేరుగా హాజ రై తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచించారు. పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిని ఫుడ్ కమిషన్ చైర్మన్ సందర్శించారు ముఖ్యంగా చిన్నారుల వార్డును పరిశీలించి అక్కడ అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలపై వైద్యులను అడిగి తెలుసు కున్నారు. రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసు కోవాలని వైద్యులను సూచించారు. ఈ పర్యటనలో డీఎస్‌ఓ నందిని, డీఎం సు ధారాణి, డీఆర్‌డీఓ పీడీ రవీందర్ రాథోడ్, డీఈఓ మాధవి, డీడబ్ల్యూఓ మిల్కాతో పాటు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫారం పాండ్ పనుల పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**జన్నారం, సెప్టెంబర్29(ప్రజాజ్యోతి)** జన్నారం మండలం మురిమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న ఫారం పాండ్ పనులను మంగళవారం రోజున మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్(జేసీ)చంద్రయ్య డిఆర్డిఓ, ఇన్చార్జి డిపిఓ కిషన్ తో పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారం పాండ్ వద్ద పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలు తో మాట్లాడి పనుల తీరును అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యత పాటించాలని, గ్రామంలో ఉపాధి కోరుకునే ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలమడుగు గోదావరి నది తీరాన నిర్మించనున్న పుష్కర ఘాటు ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బక్కయ్య, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఏపీఓ రవీందర్, ఈసి శ్రీనివాస్, టి ఏ భాగ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవల్లో దోపిడీకి చెక్ ఎప్పుడు?

### అధిక వసూళ్లపై తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలి

### సీపీఎం కార్యవర్గ సభ్యుడు దుర్గం దినకర్



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 29 ప్రజా జ్యోతి** జిల్లా వ్యాప్తంగా మీ సేవ కేంద్రాల్లో ప్రభుత్వం నిర్ణయించిన రుసుముల కంటే అధికంగా వసూలు చేస్తున్నారనే ఫిర్యాదులపై అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ సేవల కోసం మీ సేవ కేంద్రాలకు వచ్చే ప్రజల నుంచి నిర్ణీత రుసుముల కంటే అదనంగా వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ స్పందించి కేంద్రాలను తనిఖీ చేయించాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన రుసుముల వివరాలను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు. తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా అధిక వసూళ్లు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని దినకర్ కోరారు.

# నిరుపేద విద్యార్థులకు పోషకాహారం..
# రూ.9.61 కోట్లతో కేంద్రీకృత వంటశాల...

**ముంగాల ప్రాంతంలో సింగరేణి సామాజిక బాధ్యత ప్రాజెక్టు..**

**మూడు దశల్లో నిధుల విడుదల**

**సింగరేణి యాజమాన్యం**

**మంచిర్యాల, 29,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):**పోషకాహార లోపాన్ని నిర్మూలించడంతో పాటు పాఠశాల విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో నిరుపేద పాఠశాల విద్యార్థులకు ఆహారం అందించేందుకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలోని కార్పొరేట్ సామాజిక బాధ్యత విభాగం కేంద్రీకృత వంటశాలను ఏర్పాటు చేయనుంది. సూర్యాపేట జిల్లాలోని ముంగాల ప్రాంతంలో హరే కృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ ఇండియా సహకారంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టుకు రూ.9.61 కోట్లు మంజూరు చేసినట్లు సింగరేణి సంస్థ వెల్లడించింది. తెలంగాణ ప్రభుత్వ నీటిపారుదల, క్యాడ్, ఆహార, పౌర సరఫరాల శాఖల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమర్పించిన డి.ఓ. లేఖతో పాటు, సింగరేణిలో ఆమోదించ బడిన నోట్ ఆధారంగా ఈ ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేసినట్లు సంస్థ పేర్కొంది. ప్రాజెక్టుకు అవసరమైన చెల్లింపుల కోసం ఎస్ఐఒ-సీ26012000012ను సృష్టించినట్లు తెలిపింది.

**40:30:30 నిష్పత్తిలో నిధుల విడుదల**

మంజూరైన ప్రాజెక్టును మూడు దశల్లో 40:30:30 నిష్పత్తిలో అమలు చేయాలని సింగరేణి నిర్ణయించింది. మొదటి విడతలో 40 శాతానికి మించి నిధులు విడుదల చేయరాదని స్పష్టం చేసింది. రెండో విడతగా 30 శాతం నిధులను విడుదల చేయడానికి ముందు మొదటి విడత నిధులకు సంబంధించిన వినియోగ ధ్రువీకరణ పత్రాన్ని సంబంధిత అధికారుల నుంచి పొంది లివిఎస్‌పీపీ (వైఎఫ్‌సీఎస్ఆర్) లో అప్‌లోడ్ చేయాలి. తుది చెల్లింపు వరకు ఇదే విధానాన్ని కొనసాగించాలని సూచించింది. మంజూరైన నిధులను హైదరాబాద్ కార్యాలయం నుంచి విడుదల చేయాలని పేర్కొంది. రెండో, మూడో విడత నిధులు విడుదల చేయడానికి ముందు ప్రాజెక్టు పురోగతిని గుర్తించేలా ఫొటోలు తీసి ఎస్‌పీపీ (వైఎఫ్‌సీఎస్ఆర్)లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది.

**మూడేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేయాలి**

ప్రాజెక్టు ప్రారంభానికి ముందు తీసిన ఫొటోలను అప్‌లోడ్ చేయడంతో పాటు, ప్రాజెక్టు ప్రారంభం, ఆశించిన ఫలితాలు, కాలపరిమితి, బడ్జెట్ తదితర వివరాలతో జీఎం-సీడీఎన్ ద్వారా అవగాహన ఒప్పందం కుదుర్చుకోవాలని సింగరేణి సూచించింది. ప్రాజెక్టును గరిష్ఠంగా మూడు సంవత్సరాల్లోపు పూర్తి చేయాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. హరే కృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్ ఇండియా సీఈఓతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న అనంతరం దానిని ఎస్‌పీపీ (వైఎఫ్‌సీఎస్ఆర్)లో అప్‌లోడ్ చేయాలని పేర్కొంది.

**ప్రముఖ ప్రదేశాల్లో సింగరేణి సైన్‌బోర్డులు**

ప్రాజెక్టు పూర్తయ్యే వరకు దాని పురోగతిని హైదరాబాద్ సీఎస్ఆర్ కమిటీ పర్యవేక్షించాలని సూచించింది. ప్రాజెక్టు కాలపరిమితిలోగా పూర్తయ్యేలా చూడడంతో పాటు, ప్రముఖ ప్రదేశాల్లో సింగరేణి సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని పేర్కొంది. సైన్‌బోర్డులు కనిపించేలా ప్రాజెక్టు ఫొటోలను తీసి ఎస్‌పీపీ (వైఎఫ్‌సీఎస్ఆర్)లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది.

**పూర్తి ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి**

ప్రాజెక్టు ముగిసిన అనంతరం సంబంధిత అధికారుల నుంచి పని పూర్తి ధ్రువీకరణ పత్రం, మొత్తం నిధులకు సంబంధించిన వినియోగ ధ్రువీకరణ పత్రం పొందాలని, వాటిని ఎస్‌పీపీ (వైఎఫ్‌సీఎస్ఆర్)లో అప్‌లోడ్ చేయాలని సింగరేణి స్పష్టం చేసింది. అదేవిధంగా, ఆడిట్ అవసరాల కోసం ఎస్ఐఓకు వ్యతిరేకంగా పంపిణీ చేసిన నిధులకు సంబంధించిన బిల్లులు, వోచర్లు, ఇన్వాయిస్‌ల రికార్డులను జీఎం (ఎఫ్అండ్ఏ) ఫండ్స్, హైదరాబాద్ నిర్వహించాలని సూచించింది. ప్రాజెక్టు పరిధిలో ఏవైనా మార్పులు చేయాల్సి వస్తే సమర్థ అధికారి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని పేర్కొంది. సమర్థ అధికారి ఆమోదంతో ఈ ఆదేశాలు జారీ చేసినట్లు సింగరేణి జీఎం (పర్సనల్), వెల్ఫేర్ అండ్ సీఎస్ఆర్ తెలిపారు. సంబంధిత సమాచారాన్ని జీఎం (ఎఫ్అండ్ఏ), జీఎం (ఎఫ్అండ్ఏ) ఫండ్స్ హైదరాబాద్, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ హైదరాబాద్, డీజీఎం (ఎఫ్అండ్ఏ) కంప్లయన్స్, కార్పొరేట్ విభాగాలకు పంపించారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**మంచిర్యాల, 29, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ గోడ, ఇతర పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 100 పడకలతో ఆసుపత్రి ఏర్పాటు చేసిందని, నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధం చేయడం జరుగుతుందని, ప్రజలకు మరింత చేరువలో వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలను సందర్శించి అదనపు గదుల నిర్మాణ పనులు, వంటశాల, తరగతి గదులు పరిసరాలను పరిశీలించారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందించాలని, విద్యార్థుల తల్లిదండ్రులలో ప్రభుత్వ విద్యా సంస్థలపై నమ్మకం కల్పించి ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించేలా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదుల పనులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్య బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసీల్దార్ మల్లికార్జున్ తో కలిసి గోదావరి పుష్కరాలు 2027 లో భాగంగా గోదావరి పుష్కర ఘాట్ ఏర్పాటు, రహదారుల మరమ్మత్తు, వాహనాల నిలుపుదల, సౌకర్యాల కల్పనపై అధికారులతో సమీక్షించారు. ఈ క్రమంలో రైతులతో మాట్లాడుతూ గోదావరి పుష్కర పనుల నిర్వహణలో రైతులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దసరాలోపు సమస్యల పరిష్కారానికి చర్యలు

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**సింగరేణి కార్మికుల సమస్యలపై భట్టి విక్రమార్క సమీక్ష**

**పాల్గొన్న మంత్రులు, కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు, సింగరేణి యాజమాన్య ప్రతినిధులు, ఐఎన్‌టీయూసీ ప్రతినిధులు**





**మంచిర్యాల, 29,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి కార్మికుల సమస్యలు, ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీల అమలు తదితర అంశాలపై తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు, సింగరేణి యాజమాన్య ప్రతినిధులు, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఐఎన్‌టీయూసీ నాయకులు సింగరేణి కార్మికులకు సంబంధించిన పలు కీలక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సింగరేణి కారికులకు సంబంధించిన పలు అంశాలు, సమస్యలను ఉప ముఖ్య మంత్రి కి వివరించారు . 2025--26 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాల్లో కార్మికులకు 35 శాతం లాభాల వాటాను ప్రకటించి, దసరా పండుగలోపు వారి ఖాతాల్లో జమ చేయాలని కోరారు. మెడికల్ బోర్డులను ప్రతి నెలా నిర్వహించాలని, సాధ్యమైనంత వరకు కార్మికులను మెడికల్ అన్ఫిట్ చేయకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. గతంలో నిర్వహించిన మెడికల్ బోర్డుల నిర్ణయాలను పునఃసమీక్షించి సంబంధిత కార్మికులకు నిబంధనల మేరకు మరో అవకాశం కల్పించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ముఖ్య హామీలలో ఒకటైన సింగరేణి కార్మికుల సొంత ఇంటి పథకాన్ని సాధ్యమైనంత త్వరగా అమలు చేయాలని ఐఎన్‌టీయూసీ నాయకులు కోరారు. కోల్ ఇండియా తరహాలో సింగరేణి కార్మికులకు సంబంధించిన పెర్క్స్‌పై ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించే అంశంపై దసరాలోపు నిర్ణయం తీసుకునేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అలియాస్ నేమ్స్ సమస్యపై ఇప్పటికే కమిటీ సమావేశం జరిగిన నేపథ్యంలో, ఈ సమస్యను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా మానవీయ కోణంలో పరిష్కరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న కోర్టు, విజిలెన్స్ కేసులను సమీక్షించి సాధ్యమైన మేరకు మానవీయ కోణంలో పరిష్కరించాలని కోరారు. డిస్మిస్ అయిన కార్మికులకు కూడా నిబంధనల మేరకు మరో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి సంస్థ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంస్థకు కొత్త బొగ్గు గనులు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. టీఎస్ జెన్‌కో, ట్రాన్స్‌కో నుంచి సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి విస్తరణకు చర్యలు తీసుకోవాలన్నారు. బొగ్గు ఉత్పత్తితో పాటు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఇతర అనుబంధ పరిశ్రమలను ఏర్పాటు చేసి సంస్థ ఆదాయాన్ని, ఉపాధి అవకాశాలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ గనుల్లో డ్రిల్ బిట్స్, భద్రతా సామగ్రి, డంపర్ల స్పేర్ పార్ట్స్ తదితర అవసరమైన పరికరాల కొరత కారణంగా యంత్రాల వినియోగం సక్రమంగా జరగడం లేదని నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అవసరమైన సామగ్రిని వెంటనే సమకూర్చి ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు భద్రతా ప్రమాణాలను మెరుగుపరచాలని కోరారు. సింగరేణి ఆసుపత్రుల్లో వైద్యుల కొరత ఉందని, ఇప్పటికే ఎంపికైన 33 మంది నూతన వైద్యులను వెంటనే విధుల్లోకి తీసుకుని కార్మికులు, వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే అధికారుల పీఆర్‌పీ విడుదల చేయాలన్నారు .సింగరేణి అధికారులకు సంబంధించిన లిపీఆర్‌పీ (పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే)లిను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఐఎన్‌టీయూసీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, కార్మిక కుటుంబాల భవిష్యత్, పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు ఇచ్చిన హామీలను నిర్ణీత కాలపరిమితిలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**దసరాలోపు చర్యలకు హామీ: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

ఐఎన్‌టీయూసీ ప్రతినిధుల విజ్ఞప్తులపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందిస్తూ దసరాలోపు సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఐఎన్‌టీయూసీ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్, ప్రేమ్ సాగర్ రావు, గండ్ర సత్యనారాయణ రావు, గడ్డం వినోద్, మట్టా రాగమయి, పాయం వెంకటేశ్వర్లు, కోరెం కనకయ్య, రామదాసు, సాంబశివరావు పాల్గొన్నారు. సింగరేణి యాజమాన్యం తరఫున సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ పా. గౌతమ్ పోట్రు, డైరెక్టర్లు కొప్పుల వెంకటేశ్వర్లు, రాధాకృష్ణ, తిరుమల రావు, ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐఎన్‌టీయూసీ ప్రతినిధుల బృందం ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపి సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయాలని కోరింది. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు నరసింహా రెడ్డి, ధర్మపురి, సమ్మయ్య, త్యాగరాజన్, శంకర్ రావు, వికాస్ కుమార్ యాదవ్, శేషా రత్నం, ఆల్బర్ట్, వడ్డేపల్లి దాస్, అక్రం, సత్యనారాయణ రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అక్బర్ అలీ, ప్రారామియే తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రి ఆధ్వర్యంలో హెడ్ ఆఫీస్‌లో హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్






**మంచిర్యాల, 29,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో సింగరేణి మెయిన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ ఆఫీస్‌లో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు క్యాంప్‌ను సద్వినియోగం చేసుకొని వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య పరీక్షల అనంతరం వైద్య బృందం ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గుండె ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు పాటించాల్సిన విధానాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి తదితర అంశాలపై పలు సూచనలు, సలహాలు అందించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు అత్యంత కీలకమైన సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) విధానంపై ప్రత్యేక ప్రదర్శన నిర్వహించి, సీపీఆర్ ప్రాముఖ్యతను వివరించారు. గుండె ఆగిపోయిన వంటి అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే సీపీఆర్ అందించడం ద్వారా ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని వైద్య బృందం అవగాహన కల్పించింది. సింగరేణి ఉద్యోగులు, అధికారులు, కాంట్రాక్టు కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇలాంటి ఆరోగ్య అవగాహన, వైద్య పరీక్షల కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు.

# మంచిర్యాల లోని ఈ-సేవా కేంద్రానికి మహర్దశ

**ఆధునిక సౌకర్యాలతో పునరుద్ధరణ పనులు.. ఇక వినియోగదారులకు ఇబ్బందులు దూరం**

**రెండు దశాబ్దాల తర్వాత కొత్త రూపు ఐదు నుంచి ఆరు కౌంటర్లు.. సీటింగ్, ఏసీల ఏర్పాటుకు చర్యలు**








**మంచిర్యాల, 29,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఈ-సేవా కేంద్రానికి మొత్తానికి మంచి రోజులు వచ్చాయి. రెండు దశాబ్దాలకు పైగా ప్రజలకు సేవలందిస్తున్న ఈ కార్యాలయం పాతబడటంతో వినియోగదారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం మరమ్మతు, ఆధునీకీకరణ పనులు కొనసాగుతున్నాయి. నేటి అవసరాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ కార్యాలయాన్ని కొత్త రూపులో తీర్చిదిద్దుతున్నారు.

**2004 సెప్టెంబర్ 6న ప్రారంభం**

మంచిర్యాల ఈ-సేవా కార్యాలయాన్ని 2004 సెప్టెంబర్ 6న అప్పటి పార్లమెంట్ సభ్యులు జి. వెంకటస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అప్పటి రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వినోద్, స్థానిక శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, అప్పటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ వికాస్ రాజ్, మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ మంగీలాల్ సోమాని తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అప్పటి నుంచి ఈ కేంద్రం ద్వారా ప్రజలకు వివిధ ఈ-సేవలు అందుతున్నాయి.

**రోజూ వందలాది మంది రాక**

మంచిర్యాల పట్టణంతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిరోజూ వందలాది మంది ఈ కేంద్రానికి వస్తున్నారు. ఆధార్, కుల, ఆదాయం, జనన తదితర ధ్రువపత్రాలతోపాటు వివిధ ప్రభుత్వ సేవలను పొందేందుకు ప్రజలు ఉదయం నుంచే బారులు తీరుతున్నారు. ఈ కేంద్రంలో ఆధార్ సేవా కేంద్రం కూడా అందుబాటులో ఉండటంతో రద్దీ మరింత పెరిగింది.

**వేసవి, వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు**

కార్యాలయం పాతబడిపోవడంతో వేసవి, వర్షాకాలంలో సిబ్బందితోపాటు సేవల కోసం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారు. విద్యుత్ సౌకర్యం, సరైన గాలి, లోపల తగినంత స్థలం లేకపోవడంతో ప్రజలు గంటల తరబడి నిలబడాల్సి వచ్చేది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, దూర ప్రాంతాల నుంచి వచ్చే వారు ఇబ్బందులు పడేవారు. పాత భవనం కావడంతో ఏసీల ఏర్పాటుకు కూడా అనుకూల పరిస్థితులు లేకపోవడం సమస్యగా మారింది.

**ఐదు నుంచి ఆరు కౌంటర్లు ఏర్పాటు**

ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రస్తుతం మరమ్మతు పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఆధార్, ధ్రువపత్రాలు, ఇతర సేవల కోసం వచ్చే ప్రజలకు వేగంగా సేవలు అందించేందుకు ఐదు నుంచి ఆరు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రజలు సౌకర్యవంతంగా కూర్చునేందుకు సీటింగ్ ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

**ఏసీల ఏర్పాటుకు అనువుగా ఆధునీకీకరణ**

కార్యాలయం లోపల పీఓపీ పనులు చేపడుతూ, భవనాన్ని ఆధునికంగా తీర్చిదిద్దుతున్నారు. ఏసీలను ఏర్పాటు చేసేందుకు అనువుగా మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారు. విద్యుత్, గాలి, రద్దీ తదితర సమస్యలు లేకుండా వినియోగదారులకు సౌకర్యవంత మైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.



**ప్రజలకు మరింత మెరుగైన సేవలు**

మరమ్మతు, ఆధునీకీకరణ పనులు పూర్తయిన తర్వాత మంచిర్యాల పట్టణ నడిబొడ్డున ఉన్న ఈ-సేవా కేంద్రం మరింత సౌకర్యవంతంగా మారనుంది. ఒకే చోట వివిధ ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండటంతో ప్రజల సమయం ఆదా కావడంతోపాటు, దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి కూడా ఇబ్బందులు తగ్గనున్నాయి. ఆధునిక సౌకర్యాలతో ఈ-సేవా కేంద్రాన్ని పునరుద్ధరిస్తుండటంపై వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ నిరసన

**హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**ఆసిఫాబాద్, సెప్టెంబరు 29 ప్రజా జ్యోతి** సీఎం రేవంత్‌రెడ్డి హిందూ దేవుళ్లను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్‌లో నిరసన చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం ఆధ్వర్యంలో పట్టణంలోని కుమురం భీం చౌక్ వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ.. హిందూ దేవుళ్లను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు హిందూ సమాజ మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం దేవుళ్లను ప్రస్తావించడం సరికాదని అన్నారు. రేవంత్‌రెడ్డి హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరిగాల మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు కంద్రే విశాల్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఎలగతి సుచిత్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు సుంకరి పెంటయ్య, తిర్యాణి మండల అధ్యక్షుడు సారా రమేష్ గౌడ్, నాయకులు ఆకుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# ఫార్మర్ రిజిస్ట్రీకి నేడే చివరి గడువు..!

## వెబ్‌సైట్‌లో పిన్‌కోడ్ దగ్గర ఎర్రర్.. రిజిస్ట్రేషన్ కాక రైతుల అవస్థలు

## రెండు రోజులుగా మీ-సేవ కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు.. గడువు పొడిగించాలంటున్న రైతులు

## రిజిస్ట్రేషన్ కాకుండానే 'వివరాలు తెలుసుకోండి' అంటున్న వెబ్‌సైట్.. అధికారులపై రైతుల అసంతృప్తి

**మంచిర్యాల, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):** ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలంటే నేడే (సెప్టెంబర్ 30) చివరి తేదీ కావడంతో మంచిర్యాల జిల్లాలోని రైతుల్లో ఆందోళన నెలకొంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, మొబైల్ నంబర్ వివరాలతో మీ-సేవ కేంద్రాలు లేదా సంబంధిత ఏఈఓల వద్ద ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాల్సి ఉంది. అయితే గత రెండు రోజులుగా రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది.

**పిన్‌కోడ్ దగ్గరే అసలు సమస్య**

ఫార్మర్ రిజిస్ట్రీ వెబ్‌సైట్ ఓపెన్ అవుతున్నప్పటికీ, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పిన్‌కోడ్ నమోదు చేసే దశకు వచ్చేసరికి ఎర్రర్ చూపిస్తుండటంతో ప్రక్రియ ముందుకు సాగడం లేదని రైతులు వాపోతున్నారు. దీంతో ఆధార్, పట్టాదారు పాస్‌బుక్, మొబైల్ నంబర్ తదితర వివరాలతో మీ-సేవ కేంద్రాలకు వెళ్లినప్పటికీ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రెండు రోజులుగా మీ-సేవ కేంద్రాల చుట్టూ..**

జిల్లాలోని వివిధ ప్రాంతాల రైతులు గత రెండు రోజులుగా మీ-సేవ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదని చెబుతున్నారు. ఉదయం నుంచి గంటల తరబడి వేచి చూసినప్పటికీ వెబ్‌సైట్‌లో సాంకేతిక లోపం కారణంగా రిజిస్ట్రేషన్ పూర్తి కాకపోవడంతో రైతులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఒకవైపు గడువు సమీపిస్తుండటం, మరోవైపు వెబ్‌సైట్ పనిచేయకపోవడంతో ఏం చేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది.

**అధికారుల నుంచి స్పష్టత ఏది?**

సాంకేతిక సమస్యపై రైతులు సంబంధిత వ్యవసాయ అధికారులను




సంప్రదిస్తున్నప్పటికీ, రిజిస్ట్రేషన్ ఎందుకు కావడం లేదన్న దానిపై స్పష్టమైన సమాచారం లభించడం లేదని రైతులు అంటున్నారు. గడువు సెప్టెంబర్ 30తో ముగుస్తుందని అధికారులు చెబుతున్న నేపథ్యంలో, వెబ్‌సైట్‌లో సమస్య ఉన్నప్పుడు రైతులు తమ రిజిస్ట్రేషన్‌ను ఎలా పూర్తి చేసుకోవాలన్న దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని కోరుతున్నారు.

**రిజిస్ట్రేషన్ కాకుండానే వివరాలు ఎలా తెలుసుకోవాలి?**

ఇక్కడ మరో ఆసక్తికరమైన అంశం రైతులను అయోమయానికి గురిచేస్తోంది. ఇప్పటికే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకున్న రైతులు వెబ్‌సైట్‌లో తమ వివరాలను పరిశీలించుకోవచ్చని సూచనలు వస్తున్నప్పటికీ, అసలు రిజిస్ట్రేషన్ ప్రక్రియే పూర్తికాకపోతే వివరాలు ఎలా అందుబాటులోకి వస్తాయని రైతులు ప్రశ్నిస్తున్నారు. ముందుగా రిజిస్ట్రేషన్ సజావుగా జరిగేలా చూడాలని, అనంతరం వివరాలను పరిశీలించుకునే అవకాశం కల్పించాలని వారు కోరుతున్నారు.

**పథకాలకు దూరమవుతామనే ఆందోళన**

ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు కాకపోతే భవిష్యత్తులో ప్రభుత్వ వ్యవసాయ పథకాల ప్రయోజనాలు కోల్పోయే అవకాశం ఉందన్న ఆందోళన రైతుల్లో నెలకొంది. ముఖ్యంగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద సంవత్సరానికి రూ.6,000 ఆర్థిక సాయం సహా ఇతర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేందుకు రిజిస్ట్రేషన్ కీలకమని అధికారులు చెబుతున్న నేపథ్యంలో, సాంకేతిక సమస్యకు రైతులు బాధ్యులు కారని వారు స్పష్టం చేస్తున్నారు.

**గడువు పొడిగించాలి**

వెబ్‌సైట్‌లో సాంకేతిక సమస్య ఉన్న సమయంలో గడువు ముగిస్తే వేలాది మంది రైతులు నష్టపోయే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఫార్మర్ రిజిస్ట్రీ గడువును పొడిగించాలని, సాంకేతిక సమస్యను తక్షణమే పరిష్కరించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మంచిర్యాల జిల్లాలోని అన్ని మండలాల్లో రైతులకు ప్రత్యేక సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి, పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లను పూర్తి చేయించాలని, సాంకేతిక కారణాలతో రిజిస్ట్రేషన్ చేసుకోలేకపోయిన రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. నేడు చివరి తేదీ కావడంతో ప్రభుత్వం వెంటనే స్పందించి గడువు పొడిగిస్తుందా? లేక సాంకేతిక సమస్యను పరిష్కరించి రైతులందరికీ రిజిస్ట్రేషన్ అవకాశం కల్పిస్తుందా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# ఆరోగ్యవంతులైన ఉద్యోగులతోనే సంస్థ అభివృద్ధి సాధ్యం

## శ్రీరాంపూర్ ఏరియా జీఎం శ్రీ మునిగంటి శ్రీనివాస్
## " వరల్డ్ హార్ట్ డే" సందర్భంగా జీఎం కార్యాలయంలో
## హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్

**మంచిర్యాల, 29, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ఆరోగ్యవంతులైన ఉద్యోగులతోనే సింగరేణి సంస్థ అభివృద్ధి సాధ్యం అని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు . ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం సింగరేణి సంస్థ కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తోందని తెలిపారు . " వరల్డ్ హార్ట్ డే" సందర్భంగా జీఎం కార్యాలయంలో నిర్వహించిన హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ లో జీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా మంగళవారం శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలో ఉచిత హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని ఆర్ కే - 8 డిస్పెన్సరీ వైద్యులు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాంప్ లో ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శరీరంలో గుండె ప్రాముఖ్యత, గుండె సంబంధిత వ్యాధులు, లక్షణాలును, నివారణ చర్యలపై అవగాహన కల్పించేలా రూపొందించిన కరపత్రాన్ని జీఎం ఈ సందర్భంగా విడుదల చేశారు. వాటిని జీఎం కార్యాలయ ఉద్యోగులకు పంపిణీచేశారు. జీఎం కార్యాయంలోని వివిధ విభాగాల అధిపతులు, అధికారులు,



ఉద్యోగులకు ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వాటి ఆధారంగా ఉద్యోగులకు వైద్యులు సలహాలు అందజేశారు. సింగరేణి సంస్థ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, రిటైర్ ఉద్యోగుల కోసం చేపడుతున్న వైద్యసేవలను డీవై సీఎంఓ డాక్టర్ రమేష్ బాబు పీపీటీ ద్వారా వివరించారు. అనంతరం డాక్టర్ లోక్నాథ్ రెడ్డి వరల్డ్ హార్ట్ డే ప్రాముఖ్యత, మానవ శరీరంలో గుండె విశిష్టత దాని రక్షణపై అవగాహన కల్పించారు. ఆరోగ్యవంతులైన ఉద్యోగులతోనే ఏ సంస్థ అభివృద్ధి అయినా సాధ్యం అని జీఎం అన్నారు. గతంలో ఒక వయసు వస్తేనే బీపీ, షుగర్, గుండె జబ్బులు వచ్చేవి కానీ నేడు చిన్న పిల్లలు సైతం గుండె పోటుతో ప్రాణాలు కోల్పోతున్నారు అన్నారు. డెస్క్ జాబ్ లు, సరియైన శారీరక శ్రమలేకపోవటం, ఫాస్ట్ ఫుడ్ /జంక్ఫుడ్, స్ట్రెస్ మనుషుల ఆరోగ్యంపై ఎక్కువగా ప్రభావం చూపుతున్నాయి అన్నారు. రోజు



వ్యాయమం, వాకింగ్, మెడిటేషన్, యోగాలతో పాటు కనీస శారీరక శ్రమ అలవాటు చేసుకోవటం, అరగంటకు ఒకసారి అయినా లేచి తిరగటం ద్వారా ఆరోగ్యాన్ని పదిలపరుచుకోచ్చు న్నారు. అన్ని గనులలో సీపీఆర్పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, త్వరలో ఒకరోజు జీఎం కార్యలయంలో కూడా ఏర్పాటుచేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, సీఎంఓఏఐ ప్రతినిధి పద్మ, ఏజీఎం(ఫైనాన్స్ ) శ్రీధర్, డీజీఎం(పర్సనల్) అనిల్ కుమార్, డీవై సీఎంఓ డాక్టర్ రమేష్ బాబు, మెడికల్ సూరింటెండెంట్లు లోక్నాథ్ రెడ్డి, మురళి, డీజీఎం(ఫారెస్ట్) హరినారాయణ, పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఆర్ కే- 8 డిస్పెన్సరీ వైద్య సిబ్బంది జీఎం కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా దాచిన కలప పట్టివేత,



కడెం,సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి) :నిర్మల్ జిల్లా ఉడుంపూర్ అటవీ రేంజ్ పరిధిలోని పంట పొలాల్లో అక్రమంగా నిలువుంచిన 1.20,000 రూపాయలు విలువగల టేకు దొంగలను అటవీ అధికారులు పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు.నిర్మల్ జిల్లా కడెం మండలం ఉడుంపూర్, అటవీ రేంజ్ పరిధిలో గల ఉడుంపూర్ సమీపంలోని అరుగొండ రాజన్న, పెరట్లో అక్రమంగా నిల్వ ఉంచిన కలపను అటవీశాఖ అధికారులు పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న కలప విలువ సుమారు రూ. 1,20,000 ఉంటుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.అటవీ క్షేత్ర అధికారి ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ రెడ్డి, కి వచ్చిన రహస్య సమాచారం మేరకు అటవీశాఖ సిబ్బంది ఆకస్మిక సోదాలు నిర్వహించారు. ఎఫ్‌బీఓ పరమేశ్వరి, చిక్కాల సునీల్ కుమార్, పవన్ తనికీలు నిర్వహించారు. ఈ సోదాల్లో అరుగొండ రాజన్న దొడ్డి పెరట్లో అక్రమంగా దాచిన కలప లభ్యమైంది. స్వాధీనం చేసుకున్న కలపను వెంటనే అటవీ క్షేత్ర అధికారి కార్యాలయానికి తరలించారు. అడవి నుండి ఈ అక్రమ కలపను రాజన్న మరికొందరితో కలిసి తరలించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటనకు సంబంధించి ప్రధాన నిందితుడు అరుగొండ రాజన్నను అటవీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా అటవీ క్షేత్ర అధికారి గంటల శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ ఈ ఘటనపై దర్యాప్తును ముమ్మరం చేసినట్లు తెలిపారు. అటవీ సంపదకు హాని కలిగించినా లేదా అక్రమ రవాణా, నేరాలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

## కాళేశ్వరం 27 ప్యాకేజీ భూసేకరణ వేగవంతం చేయాలి

రైతులకు సాగునీరు అందేలా పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 29 ,(ప్రజాజ్యోతి). కాళేశ్వరం27 ప్యాకేజీకి సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, కాలువ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం నర్సాపూర్ (జి) సమీపంలో నిర్మాణంలో ఉన్న కాలువ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కాలువ నిర్మాణ పనుల పురోగతి, ఆయకట్టు విస్తీర్ణం, సాగునీటితో ప్రయోజనం పొందే మండలాలు, భూసేకరణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత మ్యాపులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.రైతులకు సాగునీరు అందించడంలో కీలకమైన ఈ ప్రాజెక్టు పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. కాలువ నిర్మాణానికి అవసరమైన భూముల సేకరణతో పాటు ఇతర పనులను వేగవంతం చేయాలని సూచించారు.కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఈఈ అనిల్, ఏడి ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ విఠల్, తహసీల్దార్ శ్రీకాంత్, ఇరిగేషన్ ఏఈ గంగాధర్, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## కలెక్టర్ భవేష్ మిశ్రా కు వినతి



లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి) శ్రీహరి రావు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం రోజున కలెక్టర్ భవేష్ మిశ్రా కు తమ వినతి పత్రాన్ని అందజేశారు. చామన్ పెల్లి ఎక్స్ రోడ్ నుండి ముని పెల్లి గోదావరి వరకు బీటీ రోడ్డు నిర్మాణము మరియు అప్పి లో బ్రిడ్జి కొరకు తమ వినతిని పేర్కొన్నారు.దీనికి కలెక్టర్ స్పందించి నిధులు విడుదల చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు.ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కొండ్ర నరేష్ రెడ్డి. గురాల లింగారెడ్డి. పారుపల్లి మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి. ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి. ఉప సర్పంచ్ రవీందర్. డైరెక్టర్ కిరణ్ ఠాకూర్ తదితరులు ఉన్నారు.

## భూగర్భ జలాల పరిరక్షణే లక్ష్యం

జిల్లా కలెక్టర్ రాజర్షిషా





ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29,(ప్రజా జ్యోతి) వాటర్ ప్లాంట్ యజమానులు నీటి వృధాను అరికట్టే లాచర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పుర పాలక శాఖ ఆధ్వర్యంలో నీటి వినియోగంపై మినరల్ వాటర్ ప్లాంట్ యజమానులతో ఆయన సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయన భూగర్భ జలాల అక్రమ తవ్వకం, నీటి వృధాను అరికట్టడం, ప్లాంట్ల నిర్వహణపై స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్ట ర్ మాట్లాడుతూ భూగర్భ జలాలు విపరీతంగా అడు గంటుతున్న నేపథ్యంలో ప్లాంట్ల నిర్వహణదారులు తక్షణమే అప్రమత్తం కావా లని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ బోర్వెల్స్ చుట్టూ విధిగా రీచార్జ్ స్ట్రక్చర్స్ లేదా కమ్యూనిటీ సోక్‌పిట్స్ ఏర్పాటు చేసుకోవా లని, తద్వారా వృధా అయ్యే నీటిని తిరిగి భూగర్భంలోకి మళ్లిం చడానికి వీలవుతుందని స్పష్టం చేశారు. ప్లాంట్లు నిబంధ నల ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, మున్సిపల్ అధి కారుల పర్యవేక్షణలో నీటి నమూనా (సాంపిల్స్) పరీక్షలు విధిగా జరిపించుకోవాలని ఆదేశించారు. అలాగే ట్రేడ్ లైసెన్సులు, మున్సిపల్ అనుమతులు లేనివారు వెంటనే వాటిని రెన్యువల్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా నూతన వాటర్ ప్లాంట్లను పట్టణం బయట మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నీటి సంరక్షణకు జల సంచాయ్ జన్ బాగీధారి, జలసిరి వంటి కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నాయని, నీటి వృధాను అరికట్టడంలో వ్యాపార యజమానులు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు ఈ సమావే శంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్. రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూషా, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మినరల్ వాటర్ ప్లాంట్ యజమా నులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ రోడ్డుకు సీసీ కెమెరాల ఏర్పాటు

టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో చర్యలు



మంచిర్యాల, 29,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి): మంచిర్యాల జిల్లా టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయ రోడ్డులో ఐదు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. హౌసింగ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి సెక్రటరీ హబీబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టరేట్ కార్యాలయ రోడ్డులోని ఐడీఓసీ కమాన్ వద్ద మూడు సీసీ కెమెరాలు, హైవే కమాన్ వద్ద మరో రెండు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పోలీస్ అధికారుల సూచన మేరకు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి తెలిపారు.కలెక్టరేట్ కార్యాలయ రోడ్డులో సీసీ కెమెరాల ఏర్పాటుతో భవిష్యత్తులో ఏవైనా ప్రమాదాలు, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్నప్పుడు వాటి వివరాలను గుర్తించేందుకు సౌలభ్యం కలుగుతుందని ప్రజలకు కూడా భద్రతాపరంగా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు మంచిర్యాల జిల్లాలో "సింగరేణి బకాయిల" పై బీజేపీ ధర్నా

మంచిర్యాల, 29, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి): సింగరేణి కార్మికులకు అండగా, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో నేడు బుధవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా కార్యదర్శి, మాజీ ఎంపీపీ మంత్రి సురేఖ రామయ్య తెలిపారు.బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ ఆధ్వర్యంలో "సింగరేణి బకాయి బీజేపీ లాడాయి" పేరుతో ఉదయం 9 గంటలకు మంచిర్యాల జిల్లా నస్పూర్ పరిధిలోని సీసీసీ ఎక్స్ రోడ్డు, హెచ్‌పీ పెట్రోల్ పంపు వద్ద ఈ ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్య క్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, శాసన సభ్యులు, ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, పార్లమెంట్ సభ్యుడు గోడం నగేష్, పాల్వాయి హరీష్, ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య, అంజిరెడ్డి తదితర ముఖ్య నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు.సింగరేణి కార్మికుల సమస్యలు, సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిల అంశంపై బీజేపీ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. మంచిర్యాల జిల్లాలోని బీజేపీ రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, మండల పదాధికారులు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# పత్తి కొనుగోళ్లకు పకడ్బందీ ఏర్పాట్లు



రైతులకు ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొను గోళ్లు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో పత్తి కొనుగోళ్లను పారదర్శకంగా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారు లను ఆదేశించారు. పత్తి కొనుగోళ్ల ముందస్తు ఏర్పాట్లపై మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులు, సీసీఐ ప్రతినిధులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, రైతు సంఘాలప్ర తినిధులతో సమీక్షాసమా వే శం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ రెండో వారంలో సీసీఐ, ప్రైవేట్ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించేలా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. జిన్నింగ్ మిల్లుల వివరాలను యాప్‌లో నమోదు చేసి, రైతులను సంబంధిత మిల్లులకు ట్యాగింగ్ చేసే ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, నీడ, తూకం తదితర కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పత్తి కొనుగోలుకేంద్రాల్లో మాయిశ్చర్ మీటర్లను సక్రమంగా వినియోగిం చేలా వీఓలు, గ్రేడర్లు, సీసీఐ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. రై తులు, వీఓలు, గ్రేడర్లతో స్థానిక పర్యవేక్షణ కమిటీ లను ఏర్పాటు చేసి తేమ శాతం కొలతల్లో పారదర్శ కత పాటించాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి వ్యవసాయ, మార్కె టింగ్, సీసీఐ అధికారులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పత్తి



రవా ణాకు సంబంధించి ఆర్ అండ్‌బీ, జాతీయ రహదారులు, గ్రామపంచాయతీ రహదారుల పరిస్థితిని సమీక్షించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ సూ చించారు. మార్కెట్ యార్డు ల్లో తూకం, షెడ్లు, నీరు తదితర సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదే శించారు. ఎస్పీ అఖిల్ మ హాజన్ మాట్లాడుతూ, జిన్నింగ్ మిల్లుల్లో కంప్యూటర్ ఆపరేటర్లు పనిచేసే ప్రాంతాలు, ప్రవేశ ద్వారాల వద్ద సీసీ కెమెరాలు 100 శాతం ప నిచేసేలా చూసి రికార్డులను భద్రపరచాలని సూచించా రు. పత్తి మిల్లుల్లో అగ్నిప్ర మాదాల నివారణకు అవసరమైన ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని నిబంధనలు పాటించని వారి పై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చిన్న ట్రేడర్లు, మధ్యవర్తుల ప్రమేయానికి తావులేకుండా రైతుల నుంచే కొనుగోళ్లు జరిగేలా చూడాలని సూచించారు. గతేడాది కంప్యూటర్ ఎంట్రీల సమయంలో చోటుచేసుకున్న పొరపాట్లు పునరావృతం కాకుండా సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని తెలిపారు. పత్తి కొనుగోళ్ల సీజన్‌లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి మాట్లా డుతూ, మార్కెట్‌కు వచ్చే రహదారులకు వెంటనే మ రమ్మతులు చేపట్టాలని కోరారు. మార్కెట్ పరిసరాల్లో మున్సిపాలిటీ, జిన్నింగ్ అ సోసియేషన్ సీఎస్ఆర్ నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, సీజన్ పూర్తయ్యే వరకు రాత్రివేళ పోలీసు పెట్రోలింగ్ నిర్వ హించాలని



సూచించారు. జిన్నింగ్ మిల్లుల్లో ఫైర్‌సేఫ్టీ నిబంధనలు, ఎన్‌ఓసీలు, అగ్నిమాపక పరికరాల పని తీరును తనిఖీ చేయాలని కోరారు. మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష మా ట్లాడుతూ, మార్కెట్ యార్డుకు వచ్చే మహిళా రైతులకు ప్రత్యేక టాయిలెట్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు. మార్కెట్ సమీపంలోని ప్రాంతాల దృష్ట్యా రైతులు, మహిళలకు భద్రత కల్పించేలా పోలీసు బందోబ స్తు ఏర్పాటు చేయాలని సూ చించారు. వర్షాల కారణంగా పత్తి తడిసి రైతులు నష్టపో కుండా మార్కెట్‌కు తీసుకొచ్చిన పత్తిని సకాలంలో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పలు వురు రైతు సంఘాల నాయ కులు మాట్లాడుతూ జిల్లా లోని మార్కెట్ యార్డుల్లో రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని కోరారు. అనంతరంగణేష్ నిమజ్జనం ప్ర శాంతంగా నిర్వహించినందుకుగాను జిల్లా కలెక్టర్, ఎస్పీని పలువురు రైతు సంఘాల నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ స మావేశంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఉట్నూ ర్ సబ్ కలెక్టర్ కొయ్యాడ ప్ర ణయ్ కుమార్, మార్కెటింగ్ ఏడీ గజానంద్, జిల్లా వ్యవ సాయ శాఖ అధికారి రవీం దర్ సింగ్, సి సి ఐ బ్రాంచ్ మేనేజర్ పునీత, డీఎస్పీ జీ వన్‌రెడ్డి, సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, కమిషన్ ఏజెం ట్లు, ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ప్రతినిధులు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు, రైతు సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధుల రక్షణ, సైబర్ భద్రతపై అవగాహన సదస్సు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 29 ,( ప్రజాజ్యోతి ).**దవృద్ధుల వారోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలోని రిటైర్డ్ పెన్షనర్స్ భవనంలో “సైబర్ భద్రత, ఆర్థిక అక్షరాస్యత, వృద్ధులపై దుర్వినియోగం నివారణ” అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులు ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సమాజంలో పెరిగిపోతున్న సైబర్ మోసాల పట్ల వయోవృద్ధులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఓటీపీ, పిన్ సంఖ్య, పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ ఖాతా సమాచారం, ఇతర వ్యక్తిగత వివరాలను ఎవరికీ తెలియజేయకూడదని అవగాహన కల్పించారు. అనుమానాస్పద లింక్‌లు క్లిక్ చేయడం, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, సోషల్ మీడియా ప్రకటనలు నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. డిజిటల్ సేవలను సురక్షితమైన పద్ధతిలో ఎలా వినియోగించుకోవాలో వివరంగా వివరించారు. వృద్ధులపై జరిగే శారీరక, మానసిక, ఆర్థిక వేధింపులను త్వరితగతిన గుర్తించి నివారించేందుకు తగిన సలహాలు అందించారు. వృద్ధుల భద్రత, స్వేచ్ఛ, సంక్షేమం కాపాడేందుకు ప్రభుత్వ శాఖలు, న్యాయ సేవా సంస్థలు, పోలీస్ వ్యవస్థ, స్వచ్ఛంద సంస్థలు ఐక్యంగా ముందుకు



సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రవీందర్, జిల్లా సంక్షేమ అధికారి వినూత్న, సైబర్ వింగ్ ఎస్ఐ శ్రావణి, రిటైర్డ్ పెన్షనర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే పోతా రెడ్డి, ఆర్థిక కార్యదర్శి లోలం గంగన్న, యూనిట్ అధ్యక్షులు కే రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల పాఠశాలలో నూతన స్టేజ్ ప్రారంభించిన ఎమ్మెల్యే





నేరడిగొండ, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):ఉన్నతమైన భవిష్యత్ ప్రయాణానికి చదువే తొలి మెట్టు అని, విద్యార్థులు చదువును భారంగా భావించకుండా ఇష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం నేరడిగొండ మండలంలోని బుగ్గరాం ప్రభుత్వ గిరిజన బాలికల పాఠశాలలో నిర్వహించిన వెల్‌కమ్ పార్టీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గతంలో విద్యార్థినులకు ఇచ్చిన మాట ప్రకారం పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన స్టేజ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం విద్యార్థినులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యుగంలో సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కేవలం కష్టపడి చదవడం మాత్రమే కాకుండా ఇష్టపడి చదివినప్పుడే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. విద్యార్థి దశ నుంచే స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చేలా ప్రతి విద్యార్థిని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థినులతో ఎమ్మెల్యే ముచ్చటించి వారి విద్యాభ్యాసం, పాఠశాలలో అందుతున్న వసతులపై ఆరా తీశారు. విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకుని, అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వా సుపత్రుల్లోనే మెరుగైన వైద్యం అందించాలి

**నిర్వహణ, పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**







నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 29 ,( ప్రజాజ్యోతి ). ప్రభుత్వా సుపత్రులకు వచ్చే ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఖానాపూర్ ప్రభుత్వాసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రి పరిసరాలను పరిశీలించిన కలెక్టర్.. నిరంతరం పారిశుద్ధ్య పనులు చేపట్టి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం ఓపీ, ఐపీ, రోగుల నమోదు, సాధారణ వైద్య సేవలు, ప్రసూతి విభాగం, రక్త పరీక్షల విభాగం, మందుల గదిని పరిశీలించారు. ఆయా విభాగాల రిజిస్టర్లను తనిఖీ చేసి, ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. వివిధ విభాగాల్లో ప్రతిరోజూ అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది అందుబాటుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది విధులకు క్రమం తప్పకుండా హాజరై రోగులకు సకాలంలో మెరుగైన సేవలు అందించాలని సూచించారు ప్రభుత్వాసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వ వైద్య సేవలపై నమ్మకాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగితో మర్యాదగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వారి సమస్యలను తెలుసుకుని అవసరమైన వైద్యం, మందులు అందించాలని తెలిపారు. అవసరమైన వారికి రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, చికిత్సకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. వైద్య సేవలు, ఆసుపత్రి నిర్వహణ, పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఆసుపత్రికి సంబంధించిన సమస్యలు, అదనపు అవసరాలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు.తనిఖీలో డీసీహెచ్‌ఎస్ కాశీనాథ్, తహసీల్దార్ సుజాత, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ సోయబ్ హుస్సేన్, వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యువ టూరిజం క్లబ్ పోటీలలో (వైటిసి) ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కలెక్టర్ అభినందన



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 29 ,( ప్రజాజ్యోతి ).ఇటీవలి హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి వైటీసీ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అభినందించారు. కళాశాల విభాగంలో ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాల ద్వితీయ సంవత్సరానికి చెందిన 8 మంది విద్యార్థినులు, నృత్య పోటీల్లో రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు. అలాగే, పాఠశాల విభాగంలో ఖానాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థినులు ప్రోత్సాహక బహుమతి సాధించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను విద్యార్థులకు, శిక్షకులకు జిల్లా కలెక్టర్ శాలువాలతో సన్మానించి, ప్రశంసా పత్రాలు అందించారు. అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి, జిల్లాకు పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. విద్యార్థులకు త్వరలోనే నగదు బహుమతి అందజేస్తామని తెలిపి వారిని ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేష్, డిఈఓ భోజన్న, డిఐఈఓ పరశురామ్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిపివో శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి దయానంద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ పట్టణంలో ఘనంగా 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమం



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 29,( ప్రజాజ్యోతి ). పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అనే సందేశంతో నిర్మల్ పట్టణంలో మంగళవారం 'స్వచ్ఛతా హీ సేవ' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న ఈ మాసోత్సవాల్లో భాగంగా, బ్యాంక్ ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది సంయుక్తంగా ధర్మసాగర్ పరిసర ప్రాంతాలతో పాటు బస్ స్టాండ్ ఆవరణలో భారీ పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సాగిన ఈ కార్యక్రమంలో ప్రజా ప్రయోజనార్థం పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో అధికారులంతా స్వయంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. వీధి పరిసరాలు, ప్రజా రవాణా కేంద్రాల వద్ద చెత్తను తొలగిస్తూ పరిసరాల శుభ్రత ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి పౌరుని బాధ్యత అని గుర్తు చేశారు. ప్రతి పౌరుడు తమ ఇల్లు, చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా నిర్వాహకులు పిలుపునిచ్చారు.ఈ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఎల్డీఎం రామ్ గోపాల్, టీజీబీ రీజినల్ మేనేజర్ నవీన్ తో పాటు పలువురు బ్యాంకింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది స్వయంగా పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి పేరుతో వీ డీ సీలు అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు

**బరంపూర్ గ్రామంలో అక్రమ బెల్ట్ షాపు నిర్వహణపై కేసు నమోదు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి**

**రూ.12 లక్షలు డిమాండ్, ఆరుగురు వీడీసీ సభ్యులపై కేసు**

**అక్రమంగా మద్యం విక్రయి స్తున్న వ్యక్తి అదుపులోకి తీసుకుని, రూ.3.29 లక్షల విలువైన మద్యం స్వాధీనం**

**గతంలో సైతం అక్రమ వసూళ్లకు పాల్పడిన వీడీసీలపై కేసులు నమోదు, అరెస్టు**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29,(ప్రజా జ్యోతి)** బెల్ట్ షాపులు, ఇసుక అక్ర మ రవాణా, కల్లు దుకాణా లు తదితర అక్రమ కార్యక లాపాలను గ్రామ అభివృద్ధి పేరుతో గ్రామాల్లో ఎవరైనా అక్రమ వసూళ్లకు, వీడీసీలు వసూళ్లకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తప్పవని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీ వన్ రెడ్డి తెలిపారు. గ్రామ అభివృద్ధి పేరుతో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడటం, ప్రజల నుంచి బల వంతంగా డబ్బులు వసూలు చేయడం ఎట్టి పరిస్థితు ల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.తలమడుగు పో లీస్ స్టేషన్ పరిధిలోని బరంపూర్ గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నా రనే సమాచారం మేరకు ఎస్ఐ డి. రాధిక తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్లీ-కే గ్రామానికి చెందిన నిందితుడు చిత్తల వెంకట్ రెడ్డి (48) ని అదుపులోకి తీసుకున్నారు.వీడీసీ సభ్యులుగా పేర్కొన్న వారు కస్లాల ప్రతాప్, మెర్గు రంజిత్ రెడ్డి, పట్ల నర్సయ్య, మేకల బాపురావు, గ ణేష్ గౌడ్,మాధురి మల్లేష్ అందరూ బరంపూర్ గ్రామా నికి చెందిన వారే నని అన్నారు.నిందితుడి వద్ద నుంచి వివిధ బ్రాండ్లకు మద్యం బాటిళ్ల ను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 454 లీటర్ల 910 ఎంఎల్ మద్యం, సుమారు రూ.3,29,190 విలు వైన మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నింది తుడి తెలియజేసిన వివరాల ప్రకారం బరంపూర్ గ్రామా నికి చెందిన కొందరు వీడీసీ సభ్యులు బెల్ట్ షాపు నిర్వహించాలంటే రూ.12 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేసి నట్లు, అందులో భాగంగా రూ.10,000 అడ్వాన్స్‌గా చెల్లించినట్లు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆరోపణలపై సంబంధిత ఆరు గురు వీడీసీ సభ్యులపై కూ డా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.గ్రామాల్లో వీడీసీల పేరుతో ఎవరైనా బెల్ట్ షాపులు ఇసుక అక్రమ రవాణా, కల్లు దుకాణాలు లేదా ఇతర అక్రమ కార్యక లాపాలకు సంబంధించి వసూళ్లకు పాల్పడితే పోలీ సులకు సమాచారం అందిం చాలని సూచించారు. అక్ర మ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఘట నపై తాలమడుగు పోలీస్ స్టేషన్‌లో సెక్షన్ 34(ఎ) తె లంగాణ ఎక్సైజ్ యాక్ట్, సెక్షన్ 308(2) ఆర్/డబ్లు 3(5) బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాలు, అక్రమ వసూళ్లు, ఇతర చట్టవిరుద్ధ కార్య కలాపాలకు పాల్పడే వారిపై ప్రజలు నిర్భయంగా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.




# అతివేగంతో అదుపుతప్పి లోయలో పడిన స్కూలు వ్యాన్

## విద్యార్థులకు స్వల్ప గాయాలు

**సిరికొండ, సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి )** సిరికొండ మండల కేంద్రంలో మంగళవారం ఉదయం ఒక తీవ్ర దిగ్భ్రాంతికర ఘటన చోటుచేసుకుంది. అమాయకులైన పాఠశాల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ అతివేగంతో ప్రయాణించిన ఒక ప్రైవేట్ స్కూల్ వ్యాన్ అదుపుతప్పి పక్కనే ఉన్న లోయలోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వ్యాన్ లో ఉన్న చిన్నారులు తీవ్ర భయాందోళనకు గురికాగా, అదృష్టవశాత్తూ స్వల్ప గాయాలతో ప్రాణపాయం నుండి బయటపడ్డారు.

**అసలేం జరిగిందంటే:**

సిరికొండ మండల కేంద్ర పరిధిలోని పొన్నా వద్ద గల 'రెయిన్బో స్కూల్' కు చెందిన విద్యార్థుల వ్యాన్ మంగళవారం ఉదయం రోజువారీగా రాంపూర్ గ్రామం నుండి విద్యార్థులను ఎక్కించుకుని పాఠశాలకు బయలుదేరింది. ఈ క్రమంలో వ్యాన్ డ్రైవర్ తీవ్ర అలసత్వంతో, అతివేగంగా వాహనాన్ని నడిపినట్లు స్థానికులు చెబుతున్నారు. ప్రయాణ మార్గంలో వాహనం వేగాన్ని నియంత్రించలేకపోవడంతో ఒక్కసారిగా స్కూల్ వ్యాన్ కంట్రోల్ తప్పి, పక్కనే ఉన్న లోయలోకి పల్టీలు కొడుతూ పడిపోయింది.

**హాహాకారాలు చేసిన చిన్నారులు:**

వ్యాన్ లోయలో పడిపోవడంతో లోపల ఉన్న విద్యార్థులు భయంతో గట్టిగా కేకలు వేశారు. శబ్దం విన్న వెంటనే స్థానికులు, గ్రామస్తులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. లోయలో పడిపోయిన వ్యాన్ నుండి చిన్నారులను



సురక్షితంగా బయటకు తీశారు. అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదం తప్పి, పిల్లలకు కేవలం స్వల్ప గాయాలు మాత్రమే కావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. గాయపడిన విద్యార్థులకు వెంటనే ప్రథమ చికిత్స అందించారు.

**రైతుల, తల్లిదండ్రుల ఆగ్రహం:**

స్కూల్ యాజమాన్యం మరియు డ్రైవర్ నిర్లక్ష్యం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్న పిల్లలను తీసుకెళ్లే వాహనాలను అనుభవం ఉన్న డ్రైవర్లతో జాగ్రత్తగా నడిపించాల్సింది పోయి, అతివేగంతో పిల్లల ప్రాణాల మీదకు తెస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాల వాహనాల భద్రతపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మైనర్ బాలికపై అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితుడికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5,000/- జరిమాన

**శిక్ష విధించిన పోక్సో కోర్టు అదనపు జిల్లా జడ్జి ఆర్. డా నీ రూత్ త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి, సమర్థవంతమైన సా క్ష్యాధారాలు సమర్పించిన పోలీసులకు ఎస్పీ అభినంద నలు**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29, (ప్రజాజ్యోతి)**ఆదిలాబాద్ పట్టణంలో మై నర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన నిందితు డు బొమ్మని సురేష్ శ్రీరామ్ కాలనీ, ఆదిలాబాద్ కు చెందిన వ్యక్తికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 5, 000/- జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు అదనపు జిల్లా జడ్జి ఆర్. డానీ రూత్ తీర్పు వెలువరించారు. 2024 అక్టో బర్ 7న మైనర్ బాలిక పట్ల నిందితుడు అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనపై బాధితురాలి తల్లి ఫిర్యాదు మేర కు ఆదిలాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చే శారు. అనంత రం పోలీసులు పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి, నిందితుడిపై నేరం రుజువయ్యేలా అవసరమైన సాక్ష్యాధారాలను కోర్టులో సమర్పించారు కేసులో సమర్థవంతంగా వాదనలు వినిపించిన స్పెషల్ పబ్లిక్ ప్రా సిక్యూటర్ బి. ప్రవీణ్, కోర్టు డ్యూటీ అధికారి జోగు శ్రీ కాంత్, కోర్టు అధికారి పందిరి కేసు దర్యాప్తును వేగవం తంగా పూర్తి చేసి న్యాయ స్థానంలో సాక్ష్యాధారాలను సమర్పించడంలో కృషి చేసి నందుకుగా ను సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీ సు, న్యాయ విభాగాల సమన్వయంతో కేసులను పకడ్బందీగా దర్యాప్తు చేసి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామని తెలిపారు. మహిళలు, బాలికలపై నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు.

# రూ.83,500కు వినాయకుడి లడ్డూ వేలం



**మామడ సెప్టెంబర్ 30 ( ప్రజా జ్యోతి)**మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న వీర హనుమాన్ కాలనీ వినాయక ఉత్సవాలు వీర హనుమాన్ కాలనీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ప్రతి ఏడాది సంప్రదాయబద్ధం గా వినాయకుడిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తూ కాలనీ ప్రజలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పుతు న్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వినాయకుడి లడ్డూ వేలం పాటలో ఉత్సాహభరితమైన పోటీ నెలకొంది. చివరకు రూ. 83, 500లకు లడ్డూను బీజేపీ సీనియర్ నాయకురాలు, ప్రస్తుతం మెదక్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కోతిక శైలజ గౌడ్ వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా శైలజ గౌడ్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. మూడు దశాబ్దాలుగా వీర హనుమాన్ కాలనీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను నిరంతరాయంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కాలనీ ప్రజలు, యువత, ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని లడ్డూ వేలం కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తుల సందడి, గణనాథుని నామస్మరణలతో వీర హనుమాన్ కాలనీ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. మూడు దశాబ్దాలుగా కొనసాగు తున్న వినాయక ఉత్సవాల సంప్రదాయాన్ని భవిష్యత్ తరాలకు కూడా కొనసాగిస్తూ, భక్తి, ఐక్యత, సామాజిక సేవలకు వేదికగా ఉత్సవాలను నిర్వహించాలని కాలనీ ప్రజలు ఆకాంక్షించారు.

# ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలి

**నిర్వహణలో , పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

**ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**ఖానాపూర్ సెప్టెంబర్ 29( ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉండేలా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఖానాపూర్ ప్రభుత్వాసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించిన కలెక్టర్.. నిరంతరం పారిశుద్ధ్య పనులు చేపట్టి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం ఓపీ, ఐపీ, రోగుల నమోదు, సాధారణ వైద్య సేవలు, ప్రసూతి విభాగం, రక్త పరీక్షల విభాగం, మందుల గదిని పరిశీలించారు. ఆయా విభాగాల రిజిస్టర్లను తనిఖీ చేసి, ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు. వివిధ విభాగాల్లో ప్రతిరోజూ అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది అందుబాటుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది విధులకు క్రమం తప్పకుండా హాజరై రోగులకు సకాలంలో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వాసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వ వైద్య సేవలపై నమ్మకాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగితో మర్యాదగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వారి సమస్యలను తెలుసుకుని అవసరమైన వైద్యం, మందులు అందించాలని తెలిపారు. అవసరమైన వారికి రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, చికిత్సకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. వైద్య సేవలు, ఆసుపత్రి నిర్వహణ, పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఆసుపత్రికి సంబంధించిన సమస్యలు, అదనపు అవసరాలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు. తనిఖీలో డీసీహెచ్ఎస్ కాశీనాథ్, తహసీల్దార్ సుజాత, మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ సోయబ్ హుస్సేన్, వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లోనే ప్రసవం..

## పండంటి ఆడబిడ్డ జననం



**సిరికొండ, సెప్టెంబర్ 29 ( ప్రజా జ్యోతి)**ప్రసవ వేదనతో ఆసుపత్రికి తరలిస్తున్న గర్భిణికి మార్గమధ్యంలోనే అంబులెన్స్‌లో సురక్షితంగా ప్రసవం జరిగింది. సిరి కొండ మండల పరిధిలోని లచ్చింపూర్ గ్రామానికి చెందిన మేస్త్రం లక్ష్మీబాయి (30)కు ప్రసవ వేదన రావ డంతో 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఆడబిడ్డకు జన్మ నిచ్చారు. పరిస్థితిని గమనించిన అంబులెన్స్ సిబ్బంది వైద్య సహ యకుడు రాకేష్, వాహన డ్రైవర్ నాగరావు సమయస్ఫూర్తితో స్పం దించి సురక్షితంగా ప్రసవం చేయించారు. అనంతరం తల్లి, శిశు వు ఇద్దరూ క్షేమంగా ఉండడంతో తదుపరి వైద్య పరీక్షల కోసం సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అత్యవసర సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి తల్లీబిడ్డలను సురక్షితంగా కాపాడిన అంబులెన్స్ సిబ్బందిని కుటుంబ సభ్యులు అభినందించారు.

## ఆదిలాబాద్ జిల్లాలో ప్రశాంతంగా విజయ వంతంగా ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కి ఘణ సత్కారం**





**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా పూర్తి చేసినందుకుగాను సనాతన హిందూ సమితి సభ్యులు మంగళవారం సాయంత్రం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పీఎస్ నిశాలువాతో సత్క రించి గణపతి చిత్రపటాన్ని బహుకరించి ధన్యవాదాలు తెలిపారు. డీజేలను వద్దంటూ సాంప్రదాయ వాయి ద్యాలను వినియోగించి గణపతి నవరాత్రి ఉత్సవాలను, గణపతి నిమజ్జనం ఉత్సవాలను పూర్తి చేసిన గణపతి కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఉత్సవాలలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతిభద్ర తల పరిరక్షణలో మహిళలు చిన్నారుల రక్షణలో జిల్లా పోలీసు శాఖ చేసిన సేవల ను కొనియాడారు. ఈ కార్య క్రమంలో సనాతన సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఖత్రి ప్రధాన కార్యదర్శి రేటి కుంటరవీందర్ ఉపాధ్యక్షులు సామనపల్లి నర్సింలు సురేష్ పాద్వాల్ , మహిపాల్, ఎన్నావర్ రాజు సుభాష్ ఉరాడే విజయ్ సభ్యులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 1న ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ వేడుకలు

**జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్**



**మంచిర్యాల, 29,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్టోబర్ 1న ఉదయం 10 గంటలకు నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లాస్థాయి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ తెలిపారు. వృద్ధుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, గౌరవప్రదమైన, ప్రశాంతమైన జీవనం, సామాజిక భద్రత తదితర అంశాలపై కార్యక్రమంలో అవగాహన కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు, పథకాలు, సేవలపై అవగాహన కల్పించేందుకు అక్టోబర్ 1వ తేదీ వరకు వారోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అధికారులు, యువత, వయోవృద్ధులు అధిక సంఖ్యలో హాజరై అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రౌఫ్ ఖాన్ కోరారు.

## అనుకుంటలో ఎయిర్‌ఫీల్డ్‌కు భూసేకరణ

**878.13 గుంటల భూమికి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29,( ప్రజా జ్యోతి)** అదిలాబాద్ ఎయిర్ ఫీల్డ్ నిర్మాణం కోసం అడుగులు వేగవంతంగా ముందుకు తున్నాయి. ఈ ప్రక్రియలో భాగంగా ఆదిలాబాద్ (గ్రామీణ) మండలం అనుకుంట గ్రామంలో ప్రజాప్రయోజనాల కోసం ఉమ్మడి వినియోగ విమానాశ్రయం, ఎయిర్ ఫీల్డ్ అభివృద్ధికి 878.13 గుంటల భూమి సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలి పారు. భూసేకరణకు సంబంధించి అనుకుంట గ్రామంలో త్వరలో గ్రామసభ నిర్వహిం చనున్నట్లు పేర్కొన్నారు. గ్రా మసభకు వారం రోజుల ముందుగానే నోటీసు జారీ చేస్తామని తెలిపారు. ప్రాథమిక నోటిఫికేషన్‌లో పేర్కొ న్న భూ యజమానులు తమ పేర్లు, భూమి విస్తీర్ణం తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నా, అభ్యంతరాలు ఉన్నా జిల్లా కలెక్టర్ లేదా భూసేకరణ అధికారికి రాతపూర్వకంగా సమర్పిం చవచ్చని సూచించారు. ఎయిర్‌ఫీల్డ్ ప్రాజెక్టు కోసం గతంలో టాక్లి, కచ్కంటి, ఆర్లి-- బి, నిషాన్ ఘాట్ గ్రామాల్లో భూసేకరణకు నోటిఫికేషన్లు జారీ చేసినట్లు కలెక్టర్ తెలి పారు. మొత్తం 2,009.32 ఎకరాల భూమి సేకరణలో భాగంగా అనుకుంటా గ్రా మంలోని 878.13 గుంటల భూమికి తాజాగా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసినట్లు వివరించారు. భూసేకరణ ప్రక్రియను డిసెంబర్‌లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించినట్లు కలెక్టర్ వెల్లడించారు.

## కవ్వాల్ టైగర్ రిజర్వ్ లో జంగిల్ సఫారీ పునఃప్రారంభం




**అక్టోబర్ 1 నుండి పర్యాటకులకు అనుమతి జన్నారం, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)**జన్నారం డివిజన్ పరిధిలోని కవ్వాల్ టైగర్ జోన్ లో జంగిల్ సఫారీ సేవలు అక్టోబర్1 నుండి పునఃప్రారంభం కానున్నట్లు ఎఫ్డిఓ రామ్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా వన్యప్రాణుల సంరక్షణ, సహజ ఆవాసాల పరిరక్షణ మరియు పర్యాటకుల భద్రత దృష్ట్యా 01.07.2026 నుండి 30.09.2026 వరకు మూడు నెలలు సఫారీ సేవలను తాత్కాలికంగా నిలిపివేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం వర్షాకాలం ముగిసిన నేపథ్యంలో సంబంధిత మార్గదర్శకాలకు అనుగుణంగా సఫారీ సేవలను తిరిగి ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. పర్యాటకులు సఫారీకి సంబంధించిన అటవీ శాఖ నిబంధనలు, నిర్దేశిత సమయాలు మరియు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటిస్తూ, వన్యప్రాణుల సంరక్షణకు సహకరించవలసిందిగా కోరారు.

## ప్రముఖ తెలంగాణ తల్లి రూపశిల్పి నిర్మల్ కు చెందిన బైరోజు వెంకటరమణ చారికి

**ప్రముఖ సినీ నటులు పద్మశ్రీ ఎం మురళీమోహన్ చేతుల మీదుగా అవార్డు**



**ఖానాపూర్ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 2025 సంవత్సరానికి గాను 12 మంది కవులు, కళాకారులు, రచయితల విభాగాలలో నిర్మల్ జిల్లా కేంద్రంలోని వెంకటాద్రి పేటకు చెందిన బైరోజు వెంకటరమణ చారి ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ మేరకు ప్రముఖ సినీ నటులు మాజీ పార్లమెంటు సభ్యులు పద్మశ్రీ ఎం మురళీ మోహన్ చేతుల మీదుగా తెలుగు హైదరాబాదులోని యూనివర్సిటీ రవీంద్ర భారతిలో పురస్కారంతో పాటు నగదు అందజేశారు. చారికి పురస్కారం రావడం నిర్మల్ జిల్లాకే గర్వకారణమని కవులు రచయితలు అభినందించారు. వెంకటరమణ చారి కేవలం శిల్పం లోనే కాకుండా చిత్రలేఖనం కవిత్వం లో కూడా రాణిస్తున్నందుకు కవులు పత్తి శివప్రసాద్, నేరెళ్ల హనుమంతు,పోలీస్ భీమేష్,వెన్నెల రాజేందర్ పలువురు అభినందనలు తెలియజేశారు.

# ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి





## రెవెన్యూ సమస్యలను గడువులోగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 29,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను అధికారులు సమన్వయంతో పనిచేస్తూ సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశంను మంగళవారం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస్‌రావుతో కలిసి అధికారులు పాల్గొన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), రీ-సర్వే, సాదాబైనామా, 22-ఎ, భూభారతి, రెవెన్యూ సదస్సులు, ప్రజావాణి, కళ్యాణలక్ష్మి-- షాదీముబారక్, కోర్టు కేసులు, ఆర్అండ్ఆర్ చట్టం, ఇసుక, భూసేకరణ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యలు, పెండింగ్ అంశాల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. నిర్దేశిత గడువులోగా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడంతో పాటు రీ-సర్వే పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులు, 22-ఎకు సంబంధించిన భూ సమస్యలు, భూభారతి ద్వారా అందుతున్న దరఖాస్తులు, ఇతర పెండింగ్ రెవెన్యూ అంశాలను నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. రెవెన్యూ సదస్సులు, ప్రజావాణి ద్వారా అందుతున్న ఫిర్యాదులను ప్రాధాన్యతతో పరిశీలించి అర్హత కలిగిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల దరఖాస్తులను నిబంధనల మేరకు పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోర్టు కేసులు, ప్రభుత్వ భూ వివాదాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఆర్అండ్ఆర్ చట్టం కింద పెండింగ్‌లో ఉన్న రికవరీ కేసులను సమీక్షించి చట్టపరమైన నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో ఇసుక నిర్వహణ, రవాణాపై నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, అక్రమ రవాణాకు తావులేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. భూసేకరణకు సంబంధించిన కేసుల్లో రికార్డుల పరిశీలన, పరిహారం చెల్లింపులు, పెండింగ్ అంశాలను వేగంగా పరిష్కరించాలని తెలిపారు. ప్రజలకు రెవెన్యూ సేవలు పారదర్శకంగా, సమర్థవంతంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పెండింగ్ అంశాలను కాలపరిమితిలోగా పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్‌రావు దేశ్‌పాండే, వివిధ విభాగాల పర్యవేక్షకులు, మండలాల తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జెన్‌కో కేంద్రాలకు రోజుకు 75,500 టన్నుల సింగరేణి బొగ్గు సరఫరా

## ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో సింగరేణి--జెన్‌కో సీఎండీల ప్రత్యేక సమీక్ష

## రైలు మార్గంలో 56 వేల టన్నులు.. రోడ్డు మార్గంలో 19,500 టన్నులు

**మంచిర్యాల, 29,సెప్టెంబరు (ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్రంలో ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు నిరంతరాయంగా బొగ్గు సరఫరా చేసేందుకు సింగరేణి, తెలంగాణ జెన్‌కో సంస్థలు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాయి. ఇందులో భాగంగా రోజుకు 75,500 టన్నుల బొగ్గు సరఫరా చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సింగరేణి, జెన్‌కో సీఎండీల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమన్వయ సమావేశంలో ఈ అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, తెలంగాణ జెన్‌కో సీఎండీ డాక్టర్ హరీష్ ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్లు, జెన్‌కో విద్యుత్ కేంద్రాల చీఫ్ ఇంజినీర్లు, ఇరు సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విద్యుత్ కేంద్రాల వారీగా బొగ్గు అవసరాలు, ప్రస్తుతం జరుగుతున్న సరఫరా, బొగ్గు నాణ్యత, రైల్వే రేకుల అందుబాటు, లోడింగ్--అన్‌లోడింగ్, రవాణాలో ఎదురవుతున్న ఇబ్బందులను సమీక్షించారు.

**రైలు మార్గంలో 56 వేల టన్నులు:** రోజుకు 14 రైల్వే రేకుల ద్వారా 56 వేల టన్నులు, రోడ్డు మార్గంలో 19,500 టన్నుల బొగ్గును సరఫరా చేసేలా కార్యాచరణ రూపొందించడంపై సమావేశంలో చర్చించారు. విద్యుత్ కేంద్రాల వారీగా బొగ్గు అవసరాలను కూడా సమీక్షించారు. కొత్తగూడెం విద్యుత్ కేంద్రానికి రోజుకు 24 వేల టన్నులు, కాకతీయకు 4,500 టన్నులు, భద్రాద్రికి 15 వేల టన్నులు, యాదాద్రికి 34 వేల టన్నుల బొగ్గు అవసరం ఉన్నట్లు అధికారులు వివరించారు.యాదాద్రి విద్యుత్ కేంద్రానికి బొగ్గు సరఫరాలో భాగంగా ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి రెండు రేకుల ద్వారా రోజుకు 8 వేల టన్నులు, స్థానిక సింగరేణి గనుల



నుంచి ఆరు రేకుల ద్వారా 36 వేల టన్నులు రవాణా చేసే అంశంపై కార్యాచరణ రూపొందించారు. నైనీ నుంచి సరఫరాను మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సింగరేణి అధికారులు తెలిపారు.

**గత ఏడాదితో పోలిస్తే 31 శాతం పెరుగుదల:** ఈ నెల 28వ తేదీ నాటికి జెన్‌కో విద్యుత్ కేంద్రాలకు రోడ్డు, రైలు మార్గాల ద్వారా కలిపి 15.02 లక్షల టన్నుల బొగ్గు సరఫరా చేసినట్లు సింగరేణి మార్కెటింగ్ శాఖ అధికారులు తెలిపారు. గత ఏడాది సెప్టెంబరులో ఇదే కాలంలో 11.44 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేయగా, ఈసారి 3.58 లక్షల టన్నులు అదనంగా, అంటే సుమారు 31 శాతం అధికంగా బొగ్గు సరఫరా చేసినట్లు వివరించారు.ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులతో విద్యుత్ డిమాండ్ పెరిగిందని, విద్యుత్ ఉత్పత్తికి అనుగుణంగా మరింత బొగ్గు అవసరమని జెన్‌కో అధికారులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. బొగ్గు సరఫరా, రవాణా, విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు




స్వీకరణ సమయంలో ఎదురయ్యే సమస్యలను సంబంధిత ఏరియా జీఎంలు, విద్యుత్ కేంద్రాల సీఈలు పరస్పర సమన్వయంతో ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని సూచించారు.ఇందుకోసం ఫోన్, వాట్సప్ గ్రూపుల ద్వారా రోజువారీ సమాచార మార్పిడి కొనసాగించాలని, రైల్వే రేకుల సమీకరణతో పాటు లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియలను వేగవంతం చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం కలగకుండా నాణ్యమైన బొగ్గు సరఫరా జరిగేలా ఇరు సంస్థలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్లాంట్ల సీఈలు, బొగ్గు సరఫరా చేసే సింగరేణి ఏరియాల జీఎంలతో సంయుక్తంగా ఇలాంటి సమన్వయ సమీక్ష నిర్వహించడం ఇదే తొలి సారి అని అధికారులు తెలిపారు.ఈ సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్) కె. వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), జీఎం (కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, జెన్‌కో విద్యుత్ కేంద్రాల చీఫ్ ఇంజినీర్లు, సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్లు, ఇరు సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దళిత--ఆదివాసీ ఐక్యతతో రాజ్యాంగ హక్కుల పరిరక్షణ

**ఆత్మగౌరవం, సమానత్వం కోసం ఐక్యంగా నిలవాలి**

**మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**మంచిర్యాల, 29,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** దళితులు, ఆదివాసీల ఆత్మగౌరవం, సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం దళిత--ఆదివాసీ సమాజాలు ఐక్యంగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో మావలంకర్ హాల్‌లో మంగళవారం కాంగ్రెస్ ఎస్సీ--ఎస్టీ పార్లమెంటరీ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత--ఆదివాసీ ఆత్మగౌరవ సభలో మంత్రి పాల్గొన్నారు. ఈ సభ హల్ద్వానీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ అనంతరం జరిగినట్లు ఆరోపణలు వచ్చిన 'శుద్ధీకరణ' కార్యక్రమం నేపథ్యంలో నిర్వహించారు. ఈ ఘటనపై కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందిస్తూ దళితుల గౌరవం, సామాజిక సమానత్వం, రాజ్యాంగ విలువల అంశాలను ప్రస్తావిస్తున్నారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, కులం, వర్గం పేరుతో ఎక్కడా వివక్షకు తావు ఉండకూడదని, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన గౌరవం, సమానత్వం, హక్కులను




పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.ఇలాంటి వివక్షపూరిత ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా దళితులందరూ ఐక్యంగా నిలవాలని అన్నారు. దళిత--ఆదివాసీ సమాజాలు పరస్పరం అండగా నిలుస్తూ తమ ఆత్మగౌరవం, హక్కులు, సామాజిక న్యాయం కోసం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.దళితులు, ఆదివాసీల మధ్య ఐక్యతను మరింత బలోపేతం చేసుకోవాలని, రాజ్యాంగం నిర్దేశించిన సమానత్వం, గౌరవం, సామాజిక న్యాయం వంటి విలువలను కాపాడాలని



మంత్రి సూచించారు. సమాజంలో వివక్ష, అసమానతలకు తావులేకుండా ప్రతి ఒక్కరికీ గౌరవప్రదమైన జీవనం, సమాన హక్కులు లభించేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.హల్ద్వానీలో ఖర్గే సభ అనంతరం జరిగినట్లు ఆరోపణలు వచ్చిన శుద్ధీకరణ కార్యక్రమంపై ఇప్పటికే ఫిర్యాదులు, రాజకీయ వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో సెప్టెంబర్ 29న ఢిల్లీలో ఈ దళిత--ఆదివాసీ ఆత్మగౌరవ సభను నిర్వహించారు. ఈ ఘటనపై ఉత్తరాఖండ్‌లో పోలీసులు కూడా కేసు నమోదు చేసినట్లు వార్తా నివేదికలు వెల్లడించాయి.

## కమిషనర్‌ను నిలదీసిన కౌన్సిలర్లు

తొలగించాలని పాలకవర్గం తీర్మానం




**రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మున్సిపల్ సాధారణ సమావేశంలో బీఆర్ఎస్, సీపీఐ కౌన్సిలర్లు కమిషనర్ మురళీకృష్ణను పలు సమస్యలపై నిలదీశారు. వార్డు సమస్యలు పరిష్కరించడం లేదని, వివిధ విభాగాల ఖర్చులు, వాహనాల డీజిల్, పెట్రోల్ వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. వర్కర్ల బిల్లులు, కార్మికుల భద్రతపై కూడా ప్రశ్నించారు.ఎజెండా లేకుండా సమావేశం నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ కౌన్సిలర్లు బైకాట్ చేసి బయటకు వెళ్లారు. కౌన్సిల్‌కు సమాచారం ఇవ్వకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్న కమిషనర్‌ను తొలగించాలని చైర్‌పర్సన్ సంధ్యారాణి ప్రతిపాదించగా, పాలకవర్గం తీర్మానాన్ని ఆమోదించింది.

## హృదయ ఆరోగ్యంపై అవగాహన



**రామకృష్ణాపూర్,సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా సీహెచ్‌పీ రామకృష్ణాపూర్‌లో డీవైసీఎంఓ మధుకుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుండె ఆరోగ్యానికి వ్యాయామం, సరైన నిద్ర, ఒత్తిడి తగ్గింపు అవసరమని, మద్యం, పొగాకు, ధూమపానానికి దూరంగా ఉండాలని సూచించారు. బీపీ, షుగర్ ఉన్నవారు వైద్యుల సూచనల మేరకు మందులు సమయానికి వాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఇంజనీర్ ఏ.చంద్రమౌళి, డాక్టర్ రాజ్‌కుమార్, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ హరిప్రసాద్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది, సీహెచ్‌పీ కార్మికులు పాల్గొన్నారు.

## యోగ విద్యార్థుల వికాసానికి బాట



**బోథ్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** ఆరోగ్య పాఠశాల 3.0 కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ బోథ్‌లో విద్యార్థినులకు ప్రత్యేక యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. యోగ శిక్షకురాలు మునిగెల యోగిత విద్యార్థినులకు వివిధ యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం, యోగ ముద్రలపై శిక్షణ ఇచ్చారు. యోగాభ్యాసం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందుతాయని మునిగెల యోగిత తెలిపారు. చిన్న వయస్సు నుంచే యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని వివరించారు. ధ్యానం ద్వారా మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడంతో పాటు చదువుపై ఏకాగ్రత పెంపొందించుకోవచ్చని, ఒత్తిడిని నియంత్రించుకోవడంలో ధ్యానం దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థుల్లో సానుకూల ఆలోచనా విధానం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందించడంలో యోగా, ధ్యానం ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జ్ఞాన ముద్ర, ప్రాణ ముద్ర, ధ్యాన ముద్రలను విద్యార్థినులకు పరిచయం చేసి, వాటి సాధన విధానాన్ని వివరించారు. యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానాన్ని విద్యార్థినులతో ప్రత్యక్షంగా సాధన చేయించారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ రాథోడ్ వనిత, ఉపాధ్యాయురాలు అంజలి,వనిత విద్యార్థినులు పాల్గొన్నారు.

## హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండాలి: కలెక్టర్ కె.హరిత



**ఆసిఫాబాద్ సెప్టెంబరు 29 ప్రజా జ్యోతి** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలిస్ ఓటర్లకు జారీ చేసిన నోటీసులపై హియరింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కెరమెరి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆమె హియరింగ్ ప్రక్రియ, భూముల రీ-సర్వేపై అధికారులతో సమీక్షించారు. అనర్హుల పేర్లు జాబితాలో ఉండకుండా, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫారం-6, 7, 8 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి చేపడుతున్న రీ-సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ నక్షాలు లేని, కడస్ట్రల్, నాన్ కడస్ట్రల్ గ్రామాల్లో రీ-సర్వే ద్వారా భవిష్యత్ హద్దుల వివాదాలను నివారించవచ్చన్నారు. రైతులకు రీ-సర్వే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్, ఉపతహసిల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఖానాపూర్ పట్టణంలో ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తున్న

పాత బస్టాండ్ పరిసరాలతో పాటు లోపలి వరకు

ఉన్న అక్రమనలను తొలగించాలి

జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ఆదేశాలు



**ఖానాపూర్ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి )** ఖానాపూర్ పట్టణంలో తీవ్ర ట్రాఫిక్కు అంతరాయాలను కలగజేసే పాత బస్టాండ్ పరిసరాలతో పాటు వెలుపలికి బస్సులు వెళ్లే ప్రాంతంలోనూ అక్రమంగా ప్రైవేటు దుకాణాలు చిరు తాత్కాలిక వ్యాపారులు అక్రమంగా ఫుట్ పాత్ లను ఆక్రమించడంతో సమస్య ఏర్పడి బస్టాండ్‌కి వెళ్లే ద్విచక్ర వాహనాలతో పాటు పాదాచారులకు నడిచి వెళ్లి వారికీ సైతం ఇబ్బంది కలుగుతుందని కలెక్టర్ దృష్టికి తేవడంతో ఆయన పరిశీలించి మున్సిపల్ అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేసి వెంటనే తాత్కాలిక ఫుట్ పాత్ దుకాణాలను తొలగించాలని ఆగ్రహించారు రోడ్డు వైడనింగ్ పూర్తికాకముందే డివైడర్లు ఏర్పాటు చేయడం అడ్డ అదుపు లేకుండా ఆక్రమణలు జరగడంతో ఇబ్బందులు ఉన్నాయని కలెక్టర్ అన్నారు స్వచ్ఛందంగా గ్రామ ప్రజలు చిరు వ్యాపారులు సైతం ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా మెలగాల్సిన బాధ్యత ఉందని తెలిపారు

## అగర్వాడలో తాగునీటి సమస్యకు చెక్

మరమ్మతులతో అందుబాటులోకి చేతిపంపు



**ఆసిఫాబాద్ సెప్టెంబరు 29 ప్రజా జ్యోతి** అగర్వాడ గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి గ్రామపంచాయతీ చర్యలు చేపట్టింది. గ్రామంలోని చేతిపంపు పనిచేయకపోవడంతో మరమ్మతు పనులు చేపట్టి తిరిగి అందుబాటులోకి తీసుకొచ్చారు. గ్రామపంచాయతీ సర్పంచ్ వాడుగురే రోజా సోనాజీ స్థానిక సిబ్బందితో కలిసి పంపు పైపులను బయటకు తీయించి, లోపలి విడిభాగాలను పరిశీలించారు. అనంతరం అవసరమైన మరమ్మతులు చేయించారు. దీంతో చేతిపంపు ద్వారా గ్రామస్థులకు తాగునీరు అందుబాటులోకి వచ్చింది. గ్రామంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు అందించడంలో భాగంగా సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భోజనంలో నాణ్యత తగ్గితే చర్యలు!

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి: కలెక్టర్ కె.హరిత





**ఆసిఫాబాద్ , సెప్టెంబరు 29 ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు రుచికరమైన, పౌష్టికా హారం అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జైనూర్ మండలం బూసిమెట్టలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టిక, తరగతి గదులు, సరుకుల నిల్వ గది, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలిం చారు. అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన ఉద్యోగులకు మెమోలు జారీ చేయాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. విద్యార్థుల కు అందించే భోజనంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలని సూచించారు. సరుకులను క్రమపద్ధతిలో నిల్వ చేయాలని, కాలం చెల్లిన వస్తువులను వినియోగించవద్దని స్పష్టం చేశారు. మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలతో రుచికరమైన పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మరుగుదొడ్లు, స్నానపు గదులను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

# బీజేపీలో మహిళా నాయకత్వానికి ప్రతీకగా ఎదుగుతున్న సీనియర్ నాయకురాలు

**మామడ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)** పార్టీకి అంకితభావంతో సేవలు.. వరుస బాధ్యతలతో కొనసాగుతున్న రాజకీయ ప్రస్థానం మెదక్ భారతీయ జనతా పార్టీలో మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ సీనియర్ భాజపా నాయకురాలు తన రాజకీయ ప్రస్థానంలో ముందుకు సాగుతున్నారు. పార్టీ సిద్ధాంతాలపై నమ్మకంతో, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ వివిధ స్థాయిల్లో బాధ్యతలు నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు.

**2017లో మహిళా మోర్చా బాధ్యతలతో ప్రస్థానం**

బీజేపీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ఆమెకు 2017లో మహిళా మోర్చా అధ్యక్షురాలిగా మెదక్ జిల్లా బాధ్యతలు అప్పగించారు. ఈ బాధ్యతలను స్వీకరించిన అనంతరం జిల్లాలో మహిళా కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో మరింత చురుకుగా భాగస్వామ్యం చేయడం, గ్రామస్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయడం వంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యమయ్యారు. మహిళలు రాజకీయాల్లో ముందుకు రావాల్సిన అవసరాన్ని వివరిస్తూ, పార్టీ కార్యక్రమాల్లో మహిళా కార్యకర్తల భాగస్వామ్యాన్ని పెంచేందుకు కృషి చేశారు. మహిళా మోర్చా ద్వారా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తనవంతు పాత్ర పోషించారు.

**2024లో పోలింగ్ బూత్ ఏజెంట్‌గా కీలక బాధ్యత**

పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను అంకితభావంతో నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న ఆమెకు 2024లో మెదక్ జిల్లా పోలింగ్ బూత్ ఏజెంట్‌గా బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల సమయంలో బూత్ స్థాయిలో పార్టీ కార్యకలాపాల్లో పాల్గొంటూ, పార్టీ శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ తన బాధ్యతలను నిర్వహించారు. బూత్ స్థాయిలో పార్టీకి బలమైన వ్యవస్థ అవసరమనే ఉద్దేశంతో కార్యకర్తలతో కలిసి పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలకు సహకరించారు. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ఇన్‌చార్జి అధ్యక్షురాలిగా పార్టీ పట్ల చూపిన అంకితభావం, నిరంతర కృషి, మహిళా కార్యకర్తలతో ఉన్న అనుబంధాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ఇన్‌చార్జి అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కొత్త బాధ్యతల్లో భాగంగా జిల్లాలో మహిళా కార్యకర్తలను సమన్వయం చేయడం, పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లడం, మహిళలను రాజకీయంగా చైతన్యవంతం చేయడం, పార్టీ సంస్థాగత కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నారు.

**మహిళల రాజకీయ భాగస్వామ్యానికి ప్రాధాన్యం**

మహిళలు రాజకీయాల్లో కేవలం కార్యకర్తలుగా మాత్రమే కాకుండా నాయకత్వ బాధ్యతలు చేపట్టే స్థాయికి ఎదగాలని ఆమె అభిప్రాయ పడుతున్నారు. మహిళా మోర్చా ద్వారా మహిళల సమస్యలను ప్రజా వేదికపైకి తీసుకురావడంతో పాటు, పార్టీ కార్యక్రమాల్లో వారికి మరింత ప్రాధాన్యం కల్పించే దిశగా కృషి చేస్తున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మహిళా కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగడం ద్వారా బీజేపీలో మహిళా శక్తిని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఆమె





పనిచేస్తున్నారు.

**బాధ్యతలే గుర్తింపుగా...**

2017లో మెదక్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా ప్రారంభమైన ప్రస్థానం.. 2024లో పోలింగ్ బూత్ ఏజెంట్ బాధ్యతలతో కొనసాగి.. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ఇన్‌చార్జి అధ్యక్షురాలిగా కొనసాగుతున్న స్థాయికి చేరుకుంది. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, కార్యకర్తలతో కలిసి క్షేత్రస్థాయిలో పనిచేయడం తన రాజకీయ ప్రస్థానానికి బలంగా నిలిచిందని ఆమె అనుచరులు చెబుతున్నారు. బీజేపీలో మహిళా నాయకత్వానికి ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో, వివిధ బాధ్యతలను నిర్వహిస్తూ ముందుకు సాగుతున్న ఆమె ప్రస్థానం పార్టీ మహిళా కార్యకర్తలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

# గుడిహత్నూర్ మండలంలో బీజేపీకి బిగ్ షాక్

## పలువురు ముఖ్య నాయకులు

## కాంగ్రెస్ పార్టీ లో చేరిక

**గుడిహత్నూర్, సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి)** గుడిహత్నూర్ మండలంలో బిజెపి పార్టీకి గట్టి షాక్ తగిలింది. బిజెపి జిల్లా అధ్యక్షు డి స్వంత మండల కేంద్రంలో పలువురు సీనియర్ కా ర్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్, మా జీ ఎంపీ సోయం బాపూరా వు,రాచర్ల సత్యనారాయణ, మెస్రం నారాయణ ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు బీజేపీ నాయకులు చేరారు.గుడిహత్నూర్ మండలం తోషం గ్రామంలో బీజే పీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్ర మంలో హిందూ వాహిని మండల అధ్యక్షులు రాజు తో పాటు పలువురు బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా డీ సీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కా రానికి నిరంతరం పనిచేయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నా యకులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఆదిలాబాద్ జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ చేస్తున్న కృషికి ఆకర్షితులై



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి సముచి త గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గం, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాల ని పిలుపుని చ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను ప్రజల్లోకి తీసుకె ళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గుడిహత్నూర్ మండల అధ్యక్షులు తోడ సందౌలత్‌రావు, అదిలాబా ద్ మార్కెట్ కమిటీ చైర్మ న్ బోరంచి శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ అడ్డి భోజ రెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు ఆసి ఫ్ ఖాన్, బోథ్ మార్కెట్ క మిటీ చైర్మన్ మల్లెపూల స త్యనారాయణ, జిల్లా అధికార



ప్రతినిధి కొమురం కోటే శ్వర్, గుడిహత్నూర్ మాజీ ఎంపీపీ కేంద్ర జ్ఞానోబా, మండల ఉపాధ్యక్షులు దుబ్బాక నరేష్, మోహితే మారుతి, స్పోక్స్ పర్సన్ ఆడే జైపాల్, పవార్ రాజు, ఆరి ఫ్, కాన్నే రాంకిషన్, ఎండి మజీద్, ఆర్క భరత్, షేక్ రహీం, లక్ష్మణ్, రోహిత్, కుమ్ర శత్రుఘన్, జాదవ్ శ్రీకాంత్, పెందుర్ జీవన్, రాచర్ల నారాయణ, మెస్రం నారా యణ, తోషం గామ వార్డ్ మెంబర్లు, ఆగుడిహత్నూర్ మండల పీఏసీ కమిటీ మెం బర్స్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్, కాంగ్రెస్ పార్టీ సీ నియర్ నాయకులు కార్యక ర్తలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అలాగే ఈ కార్యక్రమంలో చేరినవారు చెలకల రాజు, సత్తన్న, అశో క్, ఆర్. వేణుగోపాల్, దత్తాత్రి,కు. మారుతి,కు. సూర్యబాన్,స్. భుజాంగ రావు సూర్య, జాడి. శంకర్, కు. భూమన్న,స్. రాజన్న, జ కు, సోము, రాము, భుజాం గరావు, యూనిషఖాన్, పై కు, సత్తన్న తదితరులు పా ర్టీలో చేరారు.

## రూ. 10 లక్షలతో వివో భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**త్వరలో 7 కోట్లతో ఇచ్చోడలో విద్యాభివృద్ధి పనులు ప్రారంభిస్తా**



**ఇచ్చోడ. 29 సెప్టెంబర్,,(ప్రజాజ్యతి)** మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న వివో భవనానికి భూమిపూజ కార్యక్రమానికి మంగళవారం ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి భూమిపూజ చేశారు. ముందుగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న కాంపౌండ్ వాల్ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ... త్వరలో ఇచ్చోడ మండల కేంద్రంలో రూ. 7 కోట్లతో విద్యాభివృద్ధికి కృషి చేస్తూ పనులు ప్రారంభించబోతున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కవితా పోటీల్లో ఉట్నూర్ ప్ర భుత్వ డిగ్రీ కళాశాల విద్యా ర్థుల ప్రతిభ




**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29,(ప్రజా జ్యోతి)** గురజాడ వెంకట అప్పారావు జయంతి సందర్భంగా ఆర్గనైజేషన్ ఆఫ్ గ్లోబల్లీ యునైటెడ్ టీచర్స్ (ఓ'గట్) సాహిత్య విభాగం నిర్వహించిన ఆన్‌లైన్ కవితా పోటీల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో కళాశాలకు చెందిన 12 మంది విద్యార్థులు పాల్గొని ప్రశంసా పత్రాలను సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులను అధ్యాపక బృందం ఘనంగా అభినందించింది.ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ టి. ప్రతాప్ సింగ్ మాట్లాడు తూ విద్యార్థులు కేవలం పా ఠ్యాంశాలకే పరిమితం కాకుండా తమలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలి కితీస్తూ రాష్ట్రస్థాయి వేదికలపై ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు విద్యార్థులలో ఆలోచనా పరిధిని, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తాయని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ విద్యార్థులు ఇలాంటి పోటీల్లో పాల్గొంటూ కళాశాల కీర్తిని మరింత ఇనుమడింపజేయాలని పిలుపునిచ్చారు.అనంతరం లిటరరీ సమన్వయకర్త డా.పి. కిషన్ మాట్లా డుతూ విద్యార్థులలోని సాహిత్య అభిరుచిని గుర్తించి ప్రోత్సహించడానికి కళాశాల నిరంతరం కృషి చేస్తుంద న్నారు. గురజాడ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు ఉ త్సాహంగా పాల్గొని ప్రశంసా పత్రాలు సాధించడం ఎంతో గర్వకారణమని కొనియాడారు.తెలుగు అధ్యాపకుడు ఎ.కపిల్ మాట్లాడుతూగు రజాడ వెంకట అప్పారావు తెలుగు సాహిత్యానికి అందించిన నూతన ఒరవడిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు చక్కని భావాలతో కవితలు రాసి ప్రతిభ చాటారని పేర్కొన్నారు. మాతృభాష లోని గొప్పతనాన్ని, భావ వ్యక్తీకరణను అలవర్చుకుంటూ విద్యార్థులు నిరంతరం సాహితీ ప్రయాణాన్ని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. జి. సా యిప్రసాద్, ఎస్. కె. ముజీ బ్, జె. యోగలక్ష్మి, ఎస్. పెంటన్న, కె. శ్రీకాంత్ తో పాటు ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి ట్యాంక్ పారిశుద్ధ్యంపై ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా



**ఖానాపూర్ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి)** జిల్లా కలెక్టర్ భవిష్య ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం ఆకస్మికంగా తనకి చేసిన సందర్భంగా ఆస్పత్రి ముందున్న నీటి ట్యాంక్ పరిసరాల్లో శుభ్రత లేకపోవడం పట్ల జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా ఆగ్రహించారు మున్సిపల్ శాఖ ఆస్పత్రి వెలుపల ఉన్న నీటి ట్యాంక్ పారి శుభ్రత పట్ల శ్రద్ధ వహించాలని అగ్రయించారు ఆస్పత్రి పారిశుద్ధ సిబ్బందితోపాటు మున్సిపల్ శాఖ మిళితమై పరిసరాలను శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ని ఆదేశించారు ఆస్పత్రిలోని ప్రతి వార్డుతో పాటు మరుగుదొడ్లను పార్కింగ్ తో పాటు ఆస్పత్రిలో పనిచేసే ప్రైవేట్ కాంట్రాక్టర్ ప్రభుత్వం పారిశుద్ధ ఉద్యోగులు సమన్వయంగా మెలిగి ఆసుపత్రి పరిసర ప్రాంతాల్ని బాగుపరచాలని ఆదేశించారు అనంతరం పోస్టుమార్టం (శవ పరీక్షల గది)ని సైతం వదలకుండా అనువణువు జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి ఆస్పత్రి నిర్వహణలో వ్యవహారంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట బి సి హెచ్ కాశీనాథ్ సూపరెంట్ స్వర్ణ రెడ్డి ఎమ్మార్వో సుజాత రెడ్డి మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## రిమ్స్ మార్చురీ లో హెడ్ కా నిస్టేబుల్ పార్థివదేహాన్ని పరి శీలించి, కుటుంబ సభ్యుల ను పరామర్శించిన ఆత్రం సుగుణక్క, నరేష్ జాదవ్



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 29,(ప్రజా జ్యోతి)** పంచాయతీ రాజ్ శాఖ ఈ ఈ శివరాం సోదరుడు, హెడ్ కానిస్టేబుల్ బాబూలాల్ ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కుమురం భీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మంగళవారం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుప త్రికి చేరుకున్నారు. ఆదిలా బాద్ డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ రెడ్డితో కలిసి రిమ్స్ మార్చురీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ బాబూలాల్ పార్థివ దేహాన్ని పరిశీలించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాబూలాల్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట నార్నూర్ మండల అధ్యక్షుడు చౌహాన్ గోవింద్ రావు, నార్నూర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహమ్మద్, నార్నూర్ ఉపసర్పంచ్ మహమ్మద్ క్రిషి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## సర్ సమావేశానికి అఖిలపక్ష నాయకులు



**బోథ్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)** బోథ్ పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయంలో సర్ ఫేజ్-2 ప్రక్రియలో భాగంగా బోథ్ నియోజకవర్గ స్థాయి అఖిలపక్ష సమావేశాన్ని ఐటీడీఏ పీవో ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సర్ ప్రక్రియకు సంబంధించిన అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తరపున బోథ్ మండల అధ్యక్షుడు మేరుగు భోజన్న, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బురుగుల మల్లేష్, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, బోథ్ మండల అధికార ప్రతినిధి ఆలపాటి అచ్యుత్ రెడ్డి,గుడాల అనీష్,వార్డు మెంబర్ సోహెల్,జల్పత్ పాల్గొన్నట్లుగా తెలిపారు.సర్ ఫేజ్-2 ప్రక్రియలో ఓటర్లకు సంబంధించిన అంశాలను పారదర్శకంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు ఉండేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు సమావేశంలో సూచించారు.

## జైనూర్ పీహెచ్‌సీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**కాలం చెల్లిన మందులపై ఆగ్రహం.. మూలనపడిన యంత్రాలపై ఆరా**

**మూడు రోజుల్లో మళ్లీ తనిఖీ చేస్తానన్న కలెక్టర్ కె. హరిత**





**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హరిత ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టిక, మందుల నిల్వలు, రోగ నిర్ధారణ యంత్రాల పనితీరు, ఆస్పత్రి పరిసరాలను పరిశీలించారు. కాలం చెల్లిన మందులు ఉండటంతోపాటు, కనిపించడంతోపాటు లక్షల రూపాయల విలువైన రోగ నిర్ధారణ యంత్రాలు వినియోగంలో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. యంత్రాలను వెంటనే అందుబాటులోకి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మూడు రోజుల్లో మరోసారి పీహెచ్‌సీని తనిఖీ సందర్శిస్తానని తెలిపారు.మారుమూల గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది విధులకు సమయపాలన పాటించాలని, ఆరోగ్య కార్యకర్తలు తమ పరిధిలోని గ్రామాలను ప్రతిరోజూ సందర్శించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. విషజ్వరాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.